# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :540 (కాంప్లిమెంటరీ కాపీ) పేజీలు : 12శనివారం 04 జనవరి 2025

Digital Edition







## సీఎంపై అభ్యర్థిని ప్రకటించిన కాంగ్రెస్..!



ప్రజా గొంతుక డెస్క్ అసెంబ్లీ ఎన్నికల కోసం కాంగ్రెస్ మూడో జాబితాను విడుదల చేసింది. ఇందులో ఒకరి పేరు మాత్రమే ప్రకటించారు. కల్కాజీ స్థానం నుంచి అల్కా లాంబాకు పార్టీ టిక్కెట్టు ఇచ్చింది. ఈ స్థానం నుండి ఆమ్ ఆద్మీ పార్టీ అభ్యర్థిగా ఢిల్లీ సీఎం అతిషి అని మీకు బరిలో ఉన్నారు. ఎక్స్లో కాంగ్రెస్ పోస్ట్ ప్రకారం.. అల్కా లాంబా అభ్యర్థిత్వాన్ని కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల కమిటీ ఆమోదించింది. ఢిల్లీ శాసనసభకు జరగనున్న ఎన్నికల్లో 51-కల్కాజీ నియోజకవర్గం నుంచి అల్కా లాంబా కాంగ్రెస్ అభ్యర్థిగా ఎంపికయ్యారని వెల్లడించింది.

## ఏపీలో ఉచిత బస్సు..



## కర్ణాటకలో తిరుగుతున్న మంత్రులు !

ప్రజా గొంతుక డెస్క్ ఏపీలో ఉచిత బస్సు అమలు చేయాలనే లక్ష్యంతో.. కర్ణాటకలో పర్యటించారు మంత్రులు. కర్ణాటకలో అమలవుతున్న మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపై అధ్యయనం చేస్తున్నామని ఈ సందర్భంగా హోం, విపత్తు నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత. ఏపీ రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ నేతృత్వంలో బెంగళూరులో పర్యటించడం జరిగిందని తెలిపారు. కర్ణాటక రాష్ట్ర రవాణా శాఖ మంత్రి రామలింగారెడ్డి గారిని సహా కర్ణాటక ఆర్టీసీ అధికారులతో చర్చిస్తున్నామన్నారు. స్త్రీ, శిశు సంక్షేమశాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి ఆంధ్రప్రదేశ్ రవాణాశాఖ ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే తో కలిసి ఈ పథకం అమలు చేయడం పై కసరత్తు జరుగుతోందని వివరించారు హోం, విపత్తు నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత. కర్ణాటక లో మహిళా ప్రయాణికులకు కలుగుతున్న సౌకర్యం, లబ్ధి గురించి కర్ణాటక బస్సుల్లో ప్రయాణం చేస్తూ వివరాలు అడిగి తెలుసుకోవడం జరిగిందన్నారు హోం, విపత్తు నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత.

## ఆంక్షల్లేని భరోసా

ప్రజా గొంతుక డెస్క్ రైతుభరోసా పథకం కింద లబ్ధి పొందాలంటే రైతులు ఇక తప్పనిసరిగా దరఖాస్తు చేసుకోవాల్సిందే! ఎన్ని ఎకరాల్లో పంటలు వేస్తే అన్ని ఎకరాలను ఆ దరఖాస్తులో పొందుపర్చాలి! ఉదాహరణకు పదెకరాలున్న రైతు, ఏడెకరాల్లో పంటలు వేస్తే ఆ వివరాలే పొందుపర్చాలి! పంటలు వేసినట్లుగా ధ్రువీకరించుకున్న తర్వాతే రైతుభరోసా కింద రైతులకు పెట్టుబడి సాయం అందనుంది. ఇన్ని ఎకరాలకు మాత్రమే పెట్టుబడి సాయం అంటూ రైతుభరోసాపై ఎలాంటి పరిమితి విధించే అవకాశాలు కనిపించడం లేదు. అయితే దున్నేవారికి మాత్రమే రైతుభరోసా ఇవ్వాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నేతృత్వంలోని రాష్ట్ర మంత్రివర్గ ఉపసంఘం ప్రతిపాదించింది. అవకతవకలకు అవకాశం లేకుండా ఉండేందుకు సాగు చేసిన పంటలను శాటిలైట్ మ్యాపింగ్ ద్వారా గుర్తించాలనీ ప్రతిపాదించింది. ప్రభుత్వ ఉద్యోగులైనా, ప్రైవేటు ఉద్యోగులైనా, ఆదాయపు పన్ను చెల్లింపుదారులైనా పంటలు సాగుచేస్తే పెట్టుబడి సాయాన్ని అందించాలని ప్రతిపాదించారు. గురువారం సచివాలయంలో మంత్రులు భట్టి, శ్రీధర్‌బాబు, పొంగులేటి, కోమటిరెడ్డి సమావేశమై ఈమేరకు కీలక ప్రతిపాదనలు చేశారు. శనివారం (4వ తేదీ) నిర్వహించనున్న క్యాబినెట్ భేటీలో ఈ ప్రతిపాదనలపై చర్చించి.. రైతుభరోసా పథకం విధివిధానాలను అధికారికంగా ప్రకటించనున్నారు. బీడు భూములు, కొండలు, గుట్టలు, రాళ్ళు, రప్పలున్న భూములకు రైతుభరోసా ఇవ్వరు! ఈనెల 5, 6, 7 తేదీల్లో క్షేత్రస్థాయిలో గ్రామ సభలు నిర్వహించి రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తారు. సంక్రాంతి నుంచి అంటే.. ఈనెల 14వ తేదీ నుంచి యాసంగి రైతుభరోసా పథకానికి శ్రీకారం చుట్టనున్నారు. ఆ రోజు నుంచి నెలరోజుల పాటు రైతుల ఖాతాల్లో పెట్టుబడి సాయం తాలూకు డబ్బులు పడతాయి. ధరణి రికార్డుల ప్రకారం రాష్ట్రంలో కోటిన్నర ఎకరాల సాగుభూమి ఉంది. గత ప్రభుత్వం ప్రతి సీజన్



(వానాకాలం, యాసంగి)లో కూడా కోటిన్నర ఎకరాలకు రైతుబంధు పంపిణీ చేసింది. ఎకరానికి రూ. 5 వేల చొప్పున గత ప్రభుత్వం చెల్లించగా... ఈ ప్రభుత్వం ఎకరానికి రూ. 7,500 చొప్పున చెల్లిస్తామని హామీ ఇచ్చింది. గత ప్రభుత్వ హయాంలో రైతుబంధు నిధులు దుర్వినియోగమయ్యాయని, సాగుచేయని భూములు, రాళ్ల, రప్పలు, కొండలు, గుట్టలు, స్థిరాస్తి వెంచర్లు చేసిన భూములకు కూడా రైతుబంధు చెల్లించటంతో ప్రజాధనం దుర్వినియోగమైందనే విమర్శలు వచ్చాయి.

## తెలంగాణ బ్యాడ్మింటన్ సంఘం అధ్యక్షుడిగా మంత్రి శ్రీధర్

ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణ బ్యాడ్మింటన్ సంఘం అధ్యక్షుడుగా మంత్రి శ్రీధర్ బాబు ఎన్నికయ్యారు. 2026 వరకు తన పదవీకాలం ఉండగా హఠాత్తుగా అధ్యక్ష పదవి నుంచి తప్పుకున్నారు కేటీఆర్. సందర్భంగా మాట్లాడిన కేటీఆర్.. తమ ప్రభుత్వం స్పోర్ట్స్ ప్రోత్సాహానికి ప్రత్యేక ప్రణాళికలతో ముందుకు వెళ్తుందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి క్రీడలను ప్రోత్సహించడానికి స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటుకు సంకల్పించారని చెప్పారు.



## ఢిల్లీ ప్రజలకు వరాల జల్లు

ప్రజా గొంతుక డెస్క్ ఢిల్లీ రాష్ట్ర ప్రజలకు ప్రధాని నరేంద్ర మోడీ నేడు రూ.4,500 కోట్ల విలువైన వివిధ పథకాలను కానుకగా అందించనున్నారు. ప్రధాని మోదీ శుక్రవారం వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించి, శంకుస్థాపన చేసారు. అందరికీ హౌసింగ్’ ప్రతిజ్ఞలో భాగంగా, ఢిల్లీలోని అశోక్ విహార్‌లోని స్వాభిమాన్ అపార్ట్‌మెంట్‌లో ఇన్-సిటు స్లమ్ రిహాబిలిటేషన్ ప్రాజెక్ట్ కింద మురికివాడల కోసం నిర్మించిన కొత్త ఫ్లాట్‌లను ప్రధాని మోదీ శుక్రవారం సందర్శించారు. ఢిల్లీలో ర్యాలీకి ముందు ప్రధాని మోడీ ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక వీడియోను పోస్ట్ చేశారు. ఢిల్లీ ప్రజలకు మెరుగైన అవకాశాలు, నాణ్యమైన జీవితాన్ని అందించాలనే మా అచంచలమైన నిబద్ధత ఈ రోజు ప్రారంభించబడుతున్న ప్రాజెక్టులలో ప్రతిబింబిస్తుందని రాసుకొచ్చారు. ఢిల్లీలోని అశోక్ విహార్‌లో మురికివాడల కోసం కొత్తగా నిర్మించిన 1,675 ఫ్లాట్‌లను ప్రధాని మోడీ ప్రారంభించి, అర్హులైన లబ్ధిదారులకు స్వాభిమాన్ అపార్ట్‌మెంట్ల తాళాలను అందజేసారు. కొత్తగా నిర్మించిన ఫ్లాట్‌ల ప్రారంభోత్సవం ఢిల్లీ డెవలప్‌మెంట్ అథారిటీ ద్వారా రెండవ విజయవంతమైన ఇన్-సిటు స్లమ్ పునరావాస ప్రాజెక్ట్‌ను పూర్తి చేసింది. ఈ ప్రాజెక్ట్ ముఖ్య లక్ష్యం ఢిల్లీలోని మురికివాడల నివాసులకు తగిన సౌకర్యాలతో మెరుగైన, ఆరోగ్యకరమైన జీవన వాతావరణాన్ని అందించడం. ఇక ఫ్లాట్స్ నిర్మాణానికి ప్రభుత్వం రూ.25 లక్షలు వెచ్చించగా.. అర్హులైన లబ్ధిదారులు మొత్తం సొమ్ములో 7 శాతం లోపే చెల్లించనున్నారు.



## అంగన్వాడి కేంద్రాలకు మంత్రి సీతక్క శుభవార్త..!



ప్రజా గొంతుక డెస్క్ అంగన్వాడి కేంద్రాలకు మంత్రి సీతక్క శుభవార్త చెప్పారు. జిల్లాల వారీగా మహిళా శిశు సంక్షేమ శాఖలో జరుగుతున్న అభివృద్ధి పురోగతిని, పని తీరును, పథకాల అమలును సమీక్షిస్తున్నారు మంత్రి సీతక్క. ఈ సందర్భంగా అంగన్వాడి కేంద్రాలకు మంత్రి సీతక్క శుభవార్త చెప్పారు. అంగన్వాడి కేంద్రాల సొంత భవనాల నిర్మాణం, టాయిలెట్ల నిర్మాణం, తాగునీటి కనెక్షన్లు త్వరగా పూర్తి చేయాలని ఆదేశాలు ఇచ్చారు సీతక్క. పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖలకు నేనే మంత్రిగా ఉన్నాను అంటూ ఈ సందర్భంగా ప్రకటించారు సీతక్క. దీంతో గ్రామ అభివృద్ధి నిధులను అంగన్వాడి కేంద్రాల నిర్మాణం కోసం వెచ్చించే అవకాశం దక్కిందని తెలిపారు సీతక్క. ఈ అవకాశాన్ని జిల్లా సంక్షేమ అధికారి సద్వినియోగం చేసుకోవాలని కోరారు సీతక్క.

# మాజీ సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన పబ్బ మహేష్ గుప్తా.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, జనవరి 3:



మెదక్ జిల్లా. శివంపేట మండలం, మగ్దుంపూర్ గ్రామ మాజీ సర్పంచ్ అశోక్ తండ్రి సోము చంద్రయ్య మరణించడం జరిగింది. వారి కుటుంబాన్ని పరామర్శించి మనోధర్యం కల్పించి నేనున్నానంటూ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపిన ప్రముఖ సంఘాసేవకులు శివంపేట మండల తాజా మాజీ జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా. ఈ కార్యక్రమంలో గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# గురు దేవ్ విద్యాలయం లో ఘనంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం తొలి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘ సంస్కర్త, రచయిత్రి మరియు నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన ధీర వనిత,కులమతాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమ స్వరూపిణి , విద్య ద్వారానే స్త్రీ కి విముక్తి సాధ్య పడుతుందని నమ్మిన సావిత్రీ బాయి పూలే జయంతిని ఇకపై ప్రతి సంవత్సరం జనవరి 3 వ తారీఖున మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా జరుపుకోవాలని ప్రకటిస్తూ తెలంగాణా ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని మన గురు దేవ్ విద్యాలయం లో మహిళా ఉపాధ్యాయులు సావిత్రీ బాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉపాధ్యాయినీ బృందం మాట్లాడుతూ స్త్రీ జాతికి వన్నె తెచ్చిన సావిత్రీ బాయి పూలే సేవలను కొనియాడుతూ,ఈ రోజు మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా జరుపుకోవడం చాలా మంచి పరిణామంగా తెలియజేస్తూ , సావిత్రీబాయి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు,విద్యార్థినీవిద్యార్థులు పాల్గొని సావిత్రీ బాయి పూలే కు ఘన నివాళి అర్పించారు.

# జనవరి 3 ను మహిళ ఉపాధ్యాయుల దినోత్సవ ప్రకటన హర్షించదగినది:ఇర్పా శాంత

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం సావిత్రి భాయి పూలే జయంతి సందర్భంగా జనవరి 3వ తేదీన మహిళ ఉపాధ్యాయుల దినోత్సవం గా ప్రకటిస్తూ తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం హర్షించదగ్గ విషయమని మాజీ జడ్పీటీసీ ఇర్పా శాంత ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం తీస్కున్న ఈ నిర్ణయం అన్ని వర్గాల ప్రజలు స్వాగతించాల్సిన విషయం అని ఆమె తెలిపారు.సావిత్రి బాయి పూలే మహిళల ను అక్షరాస్యులను చేయడానికి ఎంతో శ్రమించారు. ఆమె త్యాగాన్ని, కృషిని గుర్తించడం చాలా సంతోషకరమైన విషయం అని గత బి ఆర్ ఎస్ ప్రభుత్వానికి ఇలాంటి మంచి ఆలోచనలు రాలేదు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం కుటుంబ స్వార్థం కోసం మాత్రమే పని చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం బిసి, బడుగు, బలహీన వర్గాలు కోసం వారి గుర్తింపు కోసం పని చేస్తుందని చెప్పడానికి ఇదే గొప్ప ఉదాహరణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు, మహిళ టీచర్లు సావిత్రి భాయి జయంతిని, మహిళ ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా జరుపుకోవాలి అని ఇర్పా శాంత తెలిపారు.



# సుజాత సూపర్ మార్కెట్ షాప్ ప్రారంభోత్సవం చేసిన

## మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు

ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్

చౌటుప్పల పట్టణ కేంద్రంలోని పోలీస్ స్టేషన్ పక్కన నూతనంగా సుజాత సూపర్ మార్కెట్ షాపు ఏర్పాటు చేసారు.ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు పాల్గొని వారి చేతుల మీదుగా షాపుని ప్రారంభోత్సవం చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, సింగల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, కౌన్సిలర్ గోపగోని లక్ష్మణ్, దండా అరుణ్ కుమార్, తాడూరి పరమేష్,కామిశెట్టి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# స్పోర్ట్స్ చైర్మన్ శివసేనారెడ్డి కి శుభాకాంక్షలు తెలియజేసిన పెద్దగోని మౌనిక రమేష్ గౌడ్

ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్



తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ కార్పొరేషన్ చైర్మన్ కొత్త కాపు శివసేనా రెడ్డి ని హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియంలో మర్యాదపూర్వకంగా కలిసిన తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పెద్దగొని మౌనిక రమేష్ గౌడ్. శివసేనా రెడ్డి ని శాలువాతో సత్కరించి, పూల బొకేను అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.



# షాదీ ఖానా చైర్మన్ కు ఐఎన్టియుసి ప్రధాన కార్యదర్శికి సన్మానం

ప్రజా గొంతుక న్యూస్ /చౌటుప్పల్

నూతనంగా షాదీ ఖానా చైర్మన్ గా నియమితులైన షేక్ కరీం, ను ఐఎన్టియుసి చౌటుప్పల్ మండల ప్రధాన కార్యదర్శిగా నియమితులైన ఎండి చాంద్ పాషా, ను చౌటుప్పల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తుల విప్లవ్ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దేపరాజు,తొర్పునూరి రవి గౌడ్, పాల్గొన్నారు.




# గోదావరిఖని సబ్ డివిజన్ పరిదిలో మాంజ వాడకం నిషేదం.

నిబంధనలకు విరుద్ధంగా ఎవరి ప్రవర్తించిన కఠిన చర్యలు తప్పవు. ఎసిపి గోదావరిఖని

ప్రజా గొంతుక న్యూస్ /గోదావరిఖని

గోదావరిఖని సబ్ డివిజన్ పరిధిలో చైనా మాంజ పై నిషేధం. ఎవరైనా చైనా మాంజా అమ్మిన, దాని వలన ఎవరికైనా ప్రమాదం జరిగిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని ఎసీపీ హెచ్చరించారు. సంక్రాంతి సందర్భంగా చైనా మాంజ విక్రయించే దుకాణాలపై అధికారులు తనిఖీ లు నిర్వహించడం జరుగుతుందని, సంక్రాంతి పండుగ తర్వాత చైనా మంజా వ్యర్ధాల వల్ల పక్షులతోపాటు మనుషులకు హాని కలుగుతోందని గోదావరిఖని ఎసిపి ఎం.రమేష్ తెలిపారు. చైనా మాంజా అమ్మినా, నిలువ, రవాణా చేసినా ఐదేళ్లు జైలు శిక్ష, జరిమానా ఉంటుందని హెచ్చరించారు.



# వలిగొండలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

వలిగొండ డిసెంబర్ 3 ప్రజా గొంతుక ప్రతినిధి

వలిగొండ మండల కేంద్రంలోని గ్రంథాలయంలో శుక్రవారం చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా బీసీ సంఘం అధ్యక్షులు సాయిని యాదగిరి మాట్లాడుతూ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సంఘసంస్కర్త రచయిత్రి మరియు నిమ్న వర్గాల అభ్యున్నతి కృచేసిన గొప్ప త్యాగశీలి.కులమతాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమ స్వరూపిణి విద్య ద్వారానే స్త్రీ విముక్తికి సాధ్యపడుతుందని నమ్మిన సావిత్రిబాయి అని ఆయన అన్నారుఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర కార్యదర్శి సంగిశెట్టి క్రిస్టఫర్ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు దుబ్బ దానయ్య కొండూరు సాయి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పల్లెర్ల రామచందర్. మాల మహానాడు జిల్లా అధ్యక్షులు పెరమల్ల యాదగిరి. ఎమ్మార్పీఎస్ నాయకులు కందుల అంజయ్య చిత్తాపురం మాజీ ఎంపీటీసీ నలబోలు నరసింహ.బీసీ సంఘం నాయకులు చంద్రశేఖర్అశోక్ మహేందర్ శ్రీకాంత్ గ్రంథాలయ అధికారి పిట్టల అంజనేయులు. తదితరులు పాల్గొన్నారు



# విద్యతోనే వనితకు విముక్తి సాధ్యమన్న పూలే

ప్రజా గొంతుక /కేసముద్రం /జనవరి /3

మండలంలోని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్ లో శుక్రవారం తొలి భారతీయ మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో యాకాంతం గౌడ్ మాట్లాడుతూ విద్యతోనే వనితకు విముక్తి సాధ్యమన్న సామాజిక స్ఫూర్తితో ఉపాధ్యాయురాలిగా మారి అణగారిన జీవితాలకు అక్షరాలను పరిచయం చేసిన అక్షర జ్యోతి, బడుగుల బ్రతుకుల్లో చైతన్యం నింపిన తేజో మూర్తి, ఆడపిల్లల పట్ల వివక్షను నిరసించిన పోరాట స్ఫూర్తి సావిత్రిబాయి పూలే అన్నారు. దళిత, బహుజన, స్త్రీ జనోద్ధరణకు, మహిళా విద్యకు తన జీవితాన్ని అంకితం చేసిన త్యాగమయి సావిత్రిబాయి పూలే జన్మ దినాన్ని మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా నిర్వహించడం నిజంగా గర్వించదగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ చిర్ర నరేష్, గడ్డమీది నవీన్ కుమార్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# సావిత్రి భాయ్ పూలే ను ఆదర్శంగా. తీసుకోవాలి. జిల్లా కలెక్టర్.

ప్రజాగొంతుక. కామారెడ్డి ప్రతినిధి. 03/01/24.




సావిత్రి బాయి జీవిత చరిత్ర ను ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సావిత్రి బాయి పూలే జన్మదినం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం జనవరి 3 న మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా అధికారికంగా కార్యక్రమాన్ని నిర్వహించాలని ఉత్తర్వులు జారీచేసింది శుక్రవారం రోజున కలెక్టరేట్ సమావేశ మందిరంలో మహిళా దినోత్సవాన్ని జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మహిళల కోసం సావిత్రి బాయి ఎన్నో కార్యక్రమాలు నిర్వహించి మహిళలకు విద్యాబోధన చేయడం జరిగిందని తెలిపారు. తన భర్త జ్యోతిరావు పూలే సహకారంతో పాఠశాలలు ఏర్పాటు చేసి మహిళలకు విద్యాబోధన అందించడం జరిగిందని తెలిపారు. సావిత్రి బాయి నినాదర్శంగా తీసుకోవాలని అన్నారు. మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా సావిత్రి బాయి పనిచేశారని తెలిపారు. వెనుకబడిన తరగతుల కోసం ఆమె ఎంతో కృషి చేశారని వివరించారు. అదనపు కలెక్టర్ వి.విక్టర్ మాట్లాడుతూ,సామాజిక సేవా కార్యక్రమాలను సావిత్రి బాయి నిర్వహించారని, పెద వర్గాలవారికి విద్యను అందించిన వ్యక్తి అని అన్నారు. అనంతరం విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ, మహిళా ఉపాద్యూరాళ్లను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా విద్య శాఖాధికారి రాజు, వివిధ సంఘాల ప్రతినిధులు, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఓల్డ్ ఏజ్ హెూమ్ ను ప్రారంభంకు సిద్ధం చేయండి. జిల్లా కలెక్టర్. ఆశీష్ సంఘ్వాన్

ప్రజాగొంతుక. కామారెడ్డి ప్రతినిధి. 03/01/24.

ఓల్డ్ ఏజ్ హెూమ్ ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శుక్రవారం స్థానికంగా ఓల్డ్ ఏజ్ హెూం నూతనముగా నిర్మించిన భవనాన్ని కలెక్టర్ సందర్శించి పరిశీలించారు. ఓల్డ్ ఏజ్ హెూం నిర్మాణ పనులు పూర్తయినందున ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేయాలని సూచించారు. నీటి సరఫరాకు పైప్ లైన్ బోరు నుండి వేయాలని ఇంజనీరింగ్ అధికారులకు తెలిపారు. భవనం చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ చైర్మన్ రాజన్న, మున్సిపల్ కమీషనర్ స్పందన, పంచాయతీ రాజ్ ఈఈ దుర్గా ప్రసాద్, మిషన్ భగీరథ ఈ ఈ రమేష్, సిడిపీఓ రోఛిష్మ, తహసీల్దార్ జనార్ధన్, ఇతర ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.



# మునుగోడు నియోజకవర్గం రోడ్డు నెట్వర్క్ లో తెలంగాణ రాష్ట్రానికి రోల్ మోడల్ కావాలి

రోడ్లు మరియు భవనాలు అధికారుల సమీక్షలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్



మునుగోడు నియోజకవర్గంలో ఈ నాలుగు సంవత్సరాలలో నిర్మించే రోడ్లు తెలంగాణ రాష్ట్రానికి రోల్ మోడల్ కావాలని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. మునుగోడు లోని తన వ్యక్తిగత క్యాంపు కార్యాలయంలో రోడ్లు మరియు భవనాల శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో రోడ్ల నిర్మాణం పై అధికారులకు పలు సూచనలు చేశారు.ప్రస్తుతం టెండర్ ప్రాసెస్లో ఎన్ని రోడ్లు ఉన్నాయి.పనులు జరుగుతున్న రోడ్ల సంఖ్య ఎంత భవిష్యత్తులో ఇంకా ఎన్ని రోడ్లకు టెండర్ ప్రక్రియ పూర్తి చేయాలి రోడ్డు నిర్మాణంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించారు. గత పది సంవత్సరాలుగా నిర్వహణకు నోచుకోని రోడ్లన్నీ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు.గ్రామాలలో నిర్మించే రోడ్లకు డ్రైనేజీ, ఫుట్ పాత్, స్పీడ్ బ్రేకర్స్, సూచిక బోర్డులు ఉండేలా చూడాలన్నారు.ప్రతి రోడ్డు నిర్మాణంలో ప్రమాదపు మలుపులను తీసేసి వీలైనంత భద్రతతో కూడిన నాణ్యమైన రోడ్లను నిర్మాణం చేయాలని ఆదేశించారు. ప్రజలకు రోడ్డు భద్రత చాలా ముఖ్యమని సూచిస్తూ అధికారులతో మాట్లాడి రోడ్డు భద్రత కోసం ప్రత్యేక కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేలా రోడ్డు నిర్మాణాలు జరగాలని మునుగోడు నియోజకవర్గంలో నిర్మించే రోడ్లు తెలంగాణ రాష్ట్రానికి రోల్ మోడల్ గా ఉండాలని ఆకాంక్షించారు.ఈ సమీక్ష సమావేశంలో ఉమ్మడి నల్లగొండ ఆర్ అండ్ బి ఎస్ ఈ వెంకటేశ్వరరావు, ఈ ఈ శ్రీధర్ రెడ్డి, డి ఈ సుధాకర్ రెడ్డి, మునుగోడు ఏఈ శిరీష్, నాంపల్లి ఏఈ వికాస్ లు పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు - మారం శ్రీనివాస్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి:మిర్యాలగూడ:నల్లగొండ జిల్లా: జనవరి:03



నల్లగొండ జిల్లా మిర్యాలగూడ విద్యుత్తు డివిజన్ ఆఫీసు ఆవరణలో విద్యుత్ బిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 194వ జయంతి సందర్భంగా అన్ని యూనియన్లు సంఘాల ఇంజనీర్స్ ఉద్యోగులు మహిళా ఉద్యోగులు కార్మికులు కాంట్రాక్టర్స్ పాల్గొని సావిత్రిబాయి ఫోటోకు బీసీ నాయకులు మారం శ్రీనివాస్ ఇంజనీర్స్ నాయకులు రవీందర్ రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించినారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మారం శ్రీనివాస్ విద్యుత్ బిసి సంఘం నాయకులు మాట్లాడుతూ భారతదేశంలో మొట్టమొదటి ఉపాధ్యాయురాలు కవయిత్రి సావిత్రిబాయి పూలే జనవరి మూడున 194వ(1831) జయంతిని జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా ప్రతి సంవత్సరం జరుపుకోవాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడం సంతోషకరమని ప్రభుత్వానికి విద్యుత్ ఉద్యోగుల ఆధ్వర్యంలో కృతజ్ఞతలు తెలియజేస్తూ సావిత్రిబాయి పూలే చదువు చెప్పిన భూమిగా వర్ణిస్తూ స్త్రీ విద్య విప్లవకర్త సావిత్రిబాయి పూలే ఆదర్శమని వారి ఆశయాలను కొనసాగిస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో 327 యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు ఆంజనేయులు రాజేశ్వరరావు, 1104 యూనియన్ అధ్యక్షులు, కార్యదర్శి షఫీ, నరేందర్ రెడ్డి, టి ఆర్ వి కె ఎస్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు తోట వెంకటేశ్వర్లు, సైదులు మైనార్టీ సంఘం, రిజ్వాన్, సత్తార్ ఎస్సీ ఎస్టీ సంఘం నాయకులు ఏఈలు బాలు, అమర్ సింగ్, మరియు అకౌంట్ ఆఫీసర్ శ్రీనివాస్, హరికిషన్, ఏఈ ప్రభాకర్, శివ, రవీందర్, నవీన్ రెడ్డి, నాగమణి, పద్మ, సీతారాములు, కృష్ణ, ఉదయ చారి, ఎల్లయ్య చారి, ప్రసాద్, విజయ శేఖర్, నరసింహ, అధికారులు సబ్ ఇంజనీర్లు కాంట్రాక్టర్లు ఉద్యోగులు తదితరులు సావిత్రిబాయి పూలే ఫోటోకు పూలమాలలు వేసి నివాళులర్పించారు...

# ఆడబిడ్డలకు అక్షరాన్ని పరిచయం చేసిన...మహనీయురాలు సావిత్రిబాయి పూలే...

- మహిళ ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రభుత్వం ప్రకటించడం హర్షనీయం- త్వరలోనే బిసి కమ్యునిటీ హాల్ భవనం కు నిధులు మంజూరు చేస్తా- ఏడుపాయలకు తొలిసారి ముఖ్యమంత్రి వచ్చిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదే- మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్


ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి)



మహిళల సమానత్వం కోసం వారి అభ్యున్నతి కోసం ఉద్యమం చేసిన సామాజిక విప్లవకారిణి సావిత్రిబాయి పూలే అని మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ అన్నారు. శుక్రవారం సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని టి.ఎన్.జి.ఓ. భవనంలో బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు నోముల శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఘననంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారతదేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు గా సావిత్రిబాయి పూలే మహిళలకు విద్యను సులభతరం చేసేందుకు విశేషంగా కృషి చేశారని అన్నారు. విద్య యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ అనేక రకాల కార్యక్రమాలను నిర్వహించారని తెలిపారు. ఆమె "గో గేట్ ఎడ్యుకేషన్" కవిత ద్వారా అణగారిన వర్గాలకు విద్యాభ్యాసం గొప్పతనాన్ని వివరిస్తూ ప్రోత్సహించిందన్నారు. మొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా ప్రస్థానం ప్రారంభించిన ఆ మహనీయురాలు తర్వాత కాలంలో 17 పాఠశాలలను ప్రారంభించి మహిళా విద్యను ప్రోత్సహించిందని పేర్కన్నారు. ఆమె సేవలను గుర్తించిన మన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ఆమె జయంతి అయిన జనవరి 3వ తేదీని ప్రతి ఏట మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించడం హర్షనీయం అని ఆయన అన్నారు. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులందరికీ మహిళా ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు ఆయన తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ చంద్రపాల్, డిడబ్ల్యూఓ హైమావతి, బిసి కార్యదర్శి సుజాత, బిసి సంక్షేమ సంఘం నాయకులు అంకం చంద్రకళ, బొద్దుల క్రిష్ణ, భీమరి శ్రీనివాస్, శంకర్ గౌడ్, మల్లేశం, రమేశ్, సిద్దు తో పాటు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గూడూరి ఆంజనేయులు, బొజ్జ పవన్, న్యాయవాది జీవన్ రావ్, కౌన్సిలర్ లు దొంతి లక్ష్మి ముత్యం గౌడ్, దాయర లింగం, ఆవారి శేకర్, రాగి అశోక్, గోదల సాయి, మేడి మదుసూదన్, టిఎన్జిఓ సంఘం బాధ్యులు దొంతి నరేందర్, షమి, హఫీజ్ మోల్సాబ్, శేఖర్, సుప్రబాత్ రావ్, అమెర్, మన్సూర్, మైసన్, శ్రీకాంత్, ఉమర్ లతో పాటు తదితరులు పాల్గోన్నారు.బిసి కమ్యూనిటీ హాల్ భవనం కు నిధులు మంజూరు చేస్తా...సావిత్రిబాయి పూలే జయంతి ఉత్సవాలకు హాజరైన ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ కు బిసి సంక్షేమ సంఘం సభ్యులు బిసి కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణంకు నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేయగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే భవన నిర్మాణం కు నిధులు మంజూరు చేస్తానని ఆయన ప్రకటించారు బార్ అసోసియేషన్ భవనం కొరకు నిధులు మంజూరుకు విజ్ఞప్తి. మెదక్ విచ్చేసిన ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ కు మెదక్ బార్ అసోసియేషన్ సభ్యులు మెదక్ కోర్ట్ కాంప్లెక్స్ లో అసంపూర్తిగా ఉన్న బార్ అసోసియేషన్ (న్యాయవాదుల భవనం) కొరకు నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి పత్రాని అందజేస్తున్న మెదక్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు కె. సుభాష్ చంద్ర గౌడ్ , న్యాయవాదులు జీవన్ రావ్, పిడి ఆనందం రావ్, భీమరి గణేష్ లు విజ్ఞప్తి పత్రాని అందజేశారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే నిధులను కేటాయిస్తానని హామినిచ్చారు.టిపిటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ మెదక్ పట్టణానికి విచ్చేసిన ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ శుక్రవారం టిపిటిఎఫ్ కార్యాలయంలో నూతన సంవత్సర క్యాలెండర్ తో పాటు డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘం బాధ్యులు ఎమ్మెల్యేకు శాలువాతో సత్కరించారు.

# ఘనంగా సావిత్రి బాయి పూలే జయంతి

జాతీయ మహిళా దినోత్సవ ప్రజా గొంతుక / న్యూస్ చౌటుప్పల్



చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగవరం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి దినోత్సవం తెలంగాణ ప్రభుత్వం జాతీయ మహిళ దినోత్సవం గా ప్రకటించినందున పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో ఉన్న మహిళా టీచర్లను ఘనంగా సన్మానించడం జరిగింది .ఈ కార్యక్రమంలో మన పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు చౌటుప్పల్ మండల విద్యాధికారి ఈ గురువారావు మహిళా టీచర్లను సన్మానించారు.సావిత్రిబాయి పూలే చేసిన విశిష్ట సేవలను సామాజిక సమస్యల పైన ఆమె చేసిన పోరాటాన్ని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సన్మాన పొందిన మహిళా టీచర్లు శివజ్యోతి వి రేవతి శ్రీలత నిర్మల రాణి విజయ శారద కవిత విజయలక్ష్మి అర్చన మహిళా టీచర్లను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ హెచ్ఎం నరసింహారెడ్డి జిల్లా పరిషత్ పాఠశాల టీచర్స్ బి అంజయ్య ఉస్మాన్ మరియు ప్రాథమిక మరియు ఉన్నత పాఠశాల విద్యార్థి విద్యార్థులు పాల్గొని కార్యక్రమం పాల్గొన్నారు.

# గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ కారకులపై చర్యలు తీసుకోవాలి

ఏబీవిపి జనగామ జిల్లా కన్వీనర్ తోట హృతిక్ సాయి ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ ఘటనల కారకులపై చర్యలు తీసుకోవాలని ఏబీవిపి జనగామ జిల్లా కన్వీనర్ తోట హృతిక్ సాయి అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గురుకులాల పరిస్థితి పై ఏబీవిపి జనగామ ఆధ్వర్యంలో జిల్లా అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు.తదనంతరం జనగామ జిల్లా కన్వీనర్ తోట హృతిక్ సాయి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గురుకుల వసతి గృహాలలో విద్యార్థులు పిట్టల్లా రాలిపోతున్న రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపడం లేదన్నారు.పేద విద్యార్థులు తమ భవిష్యత్తును మార్చుకోవచ్చని కోటి ఆశలతో గురుకులాలలో చేరితే విద్యార్థులకు సరైన భోజనం పెట్టక ఎందరో విద్యార్థులు ప్రాణాలు కోల్పోతూ,మరెందరో అస్వస్థతకు గురవుతున్నారన్నారు.పేద విద్యార్థులకు సరైన భోజనం కూడా పెట్టలేని స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని అన్నారు.విద్యార్థులు చనిపోయినా వసతి గృహాలలో ఇప్పటికీ సరైన విచారణ జరపలేదు.కనీసం ఆ కారకులపై చర్య కూడా తీసుకోలేదన్నారు.పేద విద్యార్థులు గురుకులంలో చదువుకోవాలంటే భయ బ్రాంతులకు గురవుతున్నారని,రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా విద్యార్థుల భవిష్యత్తు గురించి ఆలోచించి గురుకుల హాస్టల్ లో సరైన భోజన వసతులు కల్పించాలని అన్నారు.అలాగే ఫుడ్ పాయిజన్ కి కారకులైన వారిపై విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని,ఫుడ్ పాయిజన్లు మరలా పునరావతం కావద్దని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేందర్,ఉమర్,సాయి తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రి భాయి పూలే ఆశయ స్ఫూర్తి నీ కొనసాగిద్దాం.

సిర్పంగి స్వామి వలిగొండ జనవరి 3 ప్రజా గొంతుక ప్రతినిధి.



భారతీయ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి భాయి పూలే ఆశయస్ఫూర్తితో పోరాటాలు కొనసాగిద్దామని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సిర్పంగి స్వామి అన్నారు శుక్రవారం రోజున వలిగొండ.మండల కేంద్రంలో సావిత్రిబాయి పూలే 194వ జయంతి కార్యక్రమాన్ని వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి మాట్లాడారు. శూద్రులు,అశ్పృష్యులు చదివితే నాలుకలు కోయాలి. పాఠాలు వింటే చెవుల్లో సీసం పోయాలి'అనే మానసిక చట్టాలను మట్టిలో పాతిపెట్టిన సామాజిక విప్లవ మాతృమూర్తి సావిత్రిబాయి పూలే అని అన్నారు.మను వాదుల విషమ షరతులను తన కాలిగోటికి కట్టేసి అనేక అవమానాలను, ఛీత్కారాలను భరించి చదువు నేర్పిన ధీరవనితని వారిని కొనియాడారు. సావిత్రిబాయి పూలే గొప్ప సాంఘిక విప్లవకారిణి అని పురుషులతో పాటు మహిళలలకు సమానత్వం కోసం సాగిన ఉద్యమాల్లో ఆమె ప్రత్యక్షంగా పాల్గొన్నారని గుర్తుచేశారు 1852లో మహిళా సేవ మండలి పేరిట మహిళా సంఘాన్ని స్థాపించి .వితంతువుల పట్ల వివక్ష,బాల్య వివాహాలకు వ్యతిరేకంగా పోరాటాలు నడిపారని . అనాథ బాలలు, శూద్ర బాలికలందరూ తన బిడ్డలని అక్కున చేర్చుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల నాయకులు మెరుగు వెంకటేశం, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు వేముల లక్ష్మయ్య,కొండూరు సత్తయ్య,మాదుగుల వెంకటేశం, ఉంద్రాటి పాపయ్య, శ్రీకాంత్, సతీష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# సివిల్ సప్లై కార్మికుల సమ్మె మోకాళ్ళ పై 3.వ రోజు నిరసన

ప్రజాగొంతుక. కామారెడ్డి ప్రతినిధి. 03/02/25.




కామారెడ్డి జిల్లా ఆర్డీవో కార్యాలయం ముందు సివిల్ సప్లై అమాలీల సమ్మెలో భాగంగా మోకాళ్లపై నిలబడి నిరసన తెలిపిన కార్మికులు. 3వ. రోజులుగా జిల్లావ్యాప్తంగా రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు పెంచినామాలు రేట్లు మరియు జీవోను వెంటనే అమలు చేయాలని పెరిగిన ధరలు కనుగొనంగా ఎగుమతి దిగుమతి క్వింటాల్కు 29 రూపాయలు ఇవ్వాలని మరియు ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని కార్మికులకు జిల్లాలో సొంత గోదాములు నిర్మించాలని మహిళా స్లిప్పర్స్ కనీస వేతనం ఇవ్వాలని మూడు రోజులుగా ఆందోళన చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం అధికారులు పట్టించుకోవడంలేదని వారన్నారు ఇప్పటికైనా సివిల్ సప్లై హమాలీల సమస్యలు పరిష్కరించకుంటే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని వారన్నారు మూడవరోజు మోకాలపై నిరసన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా. ఏఐటీయూసీ రాష్ట్ర సీనియర్ నాయకులు విఎల్ నరసింహారెడ్డి ప్రముఖ న్యాయవాది. ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు పి బాలరాజు ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఎల్ దశరథ్ ఈ కార్యక్రమంలో హమాలి కార్మికులు .బీరయ్య బాజీ శ్రీనివాస్ సంపత్ గంగరాజు భీమయ్య కృష్ణ బీరయ్య సాయిలు శ్రీకాంత్ ప్రసాద్ సాయిలు శ్రీకాంత్ బాలమల్లు ప్రవీణ్ రాజశేఖర్ ఎల్లేశం మహేష్ పద్మ పాల్గొన్నారు

# సి. ఏం ఆర్. బియ్యాన్ని వేగవంతం చేయాలి. కలెక్టర్ ఆశీష్ సంఘ్వాన్.

గాయత్రి రైస్ మిల్ తనిఖీ. ప్రజాగొంతుక. కామారెడ్డి ప్రతినిధి. 03/01/25



సి.ఏం.ఆర్. సరఫరా వేగవంతం చేయాలనీ జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శుక్రవారం పాల్వంచ మండలం భవానీపేట్ గ్రామంలోని గాయిత్రి అగ్రో ఇండస్ట్రీస్ రైస్ మిల్లు ను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సి.ఏం.ఆర్. సరఫరా త్వరితగతిన చేయాలని అన్నారు. ప్రభుత్వం కేటాయించిన ధాన్యం, సరఫరా చేయాల్సిన బియ్యం వివరాలను పౌరసరఫరాల అధికారులను అడిగి తెలుసుకున్నారు. రైస్ మిల్లును శుభ్రంగా ఉంచాలని మిల్లు యజమానికి తెలిపారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ రాజేందర్, జిల్లా పౌరసరఫరాల అధికారి మల్లికార్జున్ బాబు, తహసీల్దార్ లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి

ఎన్ టి ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అమ్మ వెంకటేష్ యాదవ్...
ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్



శుక్రవారం రోజు జమ్మికుంట పట్టణం కేంద్రంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకుని అనంతరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అమ్మ వెంకటేష్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల నిన్నజాతి కులాల నుండి ఒక గొప్ప సంఘ కర్తగా అప్పటి పాలకులను ఎదిరించి దేశానికే వన్నె తెచ్చే విధంగా దేశంలోని తొలి మహిళ ఉపాధ్యాయురాలుగా చరిత్రలో నిలిచినటువంటి ఆ మహనీయురాలి చరిత్రను గుర్తించి రేపటి భవిష్యత్తులో మహిళలకు మార్గదర్శకంగా తన పోరాట పటిమను చూపే గొప్ప యోదురాలనీ అలాంటి మహోన్నతమైన చరిత కలిగిన మహనీరాలి జయంతిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర మహిళ ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించడం ఆనందకరమైనటువంటి విషయమని ఈ రాష్ట్ర ప్రభుత్వానికి ఎన్ టి ఎస్ ఎఫ్ పక్షాన మరియు రాష్ట్ర మహిళా సోదరీమణుల పక్షాన కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్ టి ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అమ్మ వెంకటేష్ యాదవ్ విద్యార్థులు మౌనిక శిరీష స్వప్న శ్వేత అనిత శృతి అనూష తదితరులు పాల్గొన్నారు....

## ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన వాకిటి అనంతరెడ్డి

వలిగొండ జనవరి 3 ప్రజా గొంతుక ప్రతినిధి



భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డికి.కాంగ్రెస్ పార్టీ.యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి శుక్రవారం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు అలాగే ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డిని శాలువాతో సన్మానించారు ఈ సందర్భంగా వాకిటి అనంతరెడ్డి మాట్లాడుతూ 2025 నూతన సంవత్సరంలో ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి భువనగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో తీసుకు వెళ్లాలని. ఆకాంక్షించారు

# మాతృశ్రీ డిగ్రీ కళాశాలలో ఘనంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్

చౌటుప్పల్ పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక మాతృశ్రీ డిగ్రీ కళాశాలలో శుక్రవారం నాడు సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ జి.శ్రీనివాస్ మాట్లాడుతూ.విద్యార్థులు భారతీయ సమాజానికై సేవలు అందించిన మహనీయులను స్మరించుకుంటూ వారి అడగుజాడలో నడవాలని సూచించారు.మరియు సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూలమాల సమర్పించారుఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బి. మహేందర్ రెడ్డి అధ్యాపక బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.






## మిర్యాలగూడలో సావిత్రిబాయిపూలే 194వ జయంతి వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: నల్లగొండ జిల్లా :జనవరి:03

నల్లగొండ జిల్లా మిర్యాలగూడలో జ్యోతిబా పూలేభవనంలో బీసీ జెఎసి ఆధ్వర్యంలో సావిత్రిబాయిపూలే 194వ జయంతి కార్యక్రమాలను బీసీ కులాలు ఉద్యోగ సంఘాలు, విద్యార్థి సంఘాలు అన్ని సామాజిక సంఘాల నాయకులు పాల్గొని ఘనంగా నివాళులు అర్పించడం జరిగినది.. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం జనవరి 3న ఉపాధ్యాయుల దినోత్సవం గా ఆదేశాలు ఇవ్వడం యావది బిసి సంఘాలు బీసీ అభిమాన ప్రజాసంఘాలు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము

# ఘనంగా గ్రీన్ గ్రోవ్ లో మహిళా ఉపాధ్యాయ దినోత్సవం

ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్




చౌటుప్పల్ పట్టణ పురపాలక పరిధిలో గల గ్రీన్ గ్రోవ్ పాఠశాల యందు సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా "ఉమెన్ టీచర్స్ "డే వేడుకలు సంబురంగా నిర్వహించబడినవి. చిన్నారి విద్యార్థినులు సావిత్రిబాయి పూలే వేషధారణలో విచ్చేసి అందరినీ అలరించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్పర్సన్ శ్రీ బండి వీణ అనిల్ కుమార్ రెడ్డి సావిత్రిబాయి పూలే చిత్రపటానికి నివాళులర్పించారు. పాఠశాల డైరెక్టర్ ఎస్ లక్ష్మి మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే అణగారిన వర్గాల్లో జన్మించి మొదటి పంతులమ్మగా సేవలందించి ఆదర్శంగా నిలిచారని, ఆస్ఫూర్తిని ఎంతోమంది పునికి పుచ్చుకొని మహిళ ఉపాధ్యాయురాల్లు గా వెలుగొందుతున్నారని , ఆమె జీవితం త్యాగానికి ప్రతీక అని తెలియజేశారు. కార్యక్రమంలో మహిళ ఉపాధ్యాయురాల్లు, విద్యార్థులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రజల మనిషిగా ముద్దసాని నర్సింహారెడ్డి

ఐలు రాష్ట్ర ఉపాధ్యక్షులుమామిడి వెంకట్ రెడ్డి
వలిగొండ జనవరి 3 ప్రజా గొంతుక.ప్రతినిధి



వలిగొండ మండలంలోని.మొగిలి పాక గ్రామంలో ప్రజల మనిషిగా గుర్తింపు పొంది ప్రజా సమస్యల పరిష్కారం కోసం జీవితాంతం కృషి చేసిన వ్యక్తిగా గుర్తింపు పొందిన మహా వ్యక్తి ముద్దసాని నరసింహారెడ్డి అని ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ ఐ లు రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి అన్నారు. ఆయన పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ చిన్ననాటి నుండి ప్రజా సేవకుడిగా, సర్పంచ్ గా తన చిన్ననాటి నుండి నేటి వరకు ఎవరు ఏ పని చెప్పినా చేసి ప్రతి కుటుంబంలో ఏ సమస్య వచ్చినా ఆయన ప్రజల మనిషిగా ఉండి సేవలందించిన సహాయం చేసే మహా వ్యక్తి అని ఆయన కొనియాడారు ఈ కార్యక్రమంలో మామిడి సత్తిరెడ్డి మొగిలిపాక గోపాల్ తదితరులు పాల్గొన్నారు

# గుంతలమయంగా రోడ్డు వాహనదారులకు ఇబ్బందులు.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, జనవరి 3:



మెదక్ జిల్లా.శివంపేట మండలం, సికింద్లపూర్ గ్రామ శివారులో శ్రీ స్వయంభు వెలిసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయానికి వెళ్లే ప్రధాన రహదారి గుంతల మయంగా మారింది. దీంతో ఆలయానికి వచ్చే భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టాలని వాహనదారులు భక్తులు కోరుతున్నారు.



# ఇందిరమ్మ ఇండ్ల సర్వే సూపర్ చెకింగ్ చేసిన ఎంపీడీవో అనిల్ కుమార్

ప్రజా గొంతుక న్యూస్ స్టేషన్ ఘనపూర్ ప్రతినిధి ప్రసాద్:

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు పథకంలో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల సర్వే రాష్ట్రవ్యాప్తంగా ప్రతి మండలంలోని మండల పరిషత్ అభివృద్ధి అధికారులకు ఇది వరకు తమ మండల పరిధిలోని గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్లకు సర్వే చేసినటువంటి జాబితా నుండి 5శాతం సూపర్ చెక్ చేయమని ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇదివరకు సర్వే చేసిన ఇందిరమ్మ ఇండ్ల సూపర్ చెకింగ్ ను శుక్రవారం ధర్మసాగర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి అనిల్ కుమార్ చేశారు. ధర్మసాగర్ గ్రామంలోని ఇందిరమ్మ ఇళ్లకు దరఖాస్తు చేసుకున్న వారి గృహాలను సందర్శించి గతంలో సర్వే చేసిన అధికారుల వివరాలు వాస్తవమా కాదా అని పూర్తి వివరాలు అడిగి తెలుసుకుంటూ రీ చెకింగ్ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో అనిల్ కుమార్ మాట్లాడుతూ రీ చెకింగ్ చేసిన ఇందిరమ్మ ఇండ్ల రిపోర్టును గవర్నమెంట్ కు సబ్మిట్ చేస్తామని తెలిపారు .ఈ కార్యక్రమంలో ధర్మసాగర్ ఎంపీడీవో అనిల్ కుమార్ గ్రామ పంచాయతీ సిబ్బంది బిల్ కలెక్టర్ ఆరూరి రాజు ఎలక్ట్రిషన్ సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రకాశన్న వీరాభిమాని దేవేందర్ నూతన వాహనం కొనుగోలు,

స్వయంక డ్రైవింగ్ చేసి ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్
ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో



శంషాబాద్ మండలం లోని పెద్ద గోల్కొండ నివాసి దేవేందర్ అనే కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, నార్సింగ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీకాంత్ గౌడ్ ముఖ్య అనుచరుడు, కామోనిభాయ్ దేవేందర్ నూతన మారుతి డిజైర్ వాహనాన్ని కొనుగోలు చేశారు.ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే టీ.ప్రకాష్ గౌడ్, దేవేందర్‌ను తన వాహనంతో ఇంటికి తీసుకురావాలని ఫోన్ చేశారు. వెంటనే దేవేందర్ తన కొత్త వాహనంతో ఎమ్మెల్యే ఇంటికి వెళ్లారు.ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ తన చేతుల మీదుగా నూతన వాహనాన్ని నడిపించి దేవేందర్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా, దేవేందర్ సంతోషంగా ఎమ్మెల్యేకి శాలువా, పూల బొకే, పళ్లతో సన్మానించి, మిఠాయి తినిపించి ధన్యవాదాలు తెలియజేశారు.ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ, తన ఎమ్మెల్యే దృష్టి ఎల్లప్పుడూ ప్రజలతో పాటు అభిమానులతోనూ ఉంటుందని, తనపై అభిమానాన్ని చూపిస్తున్న వారితో ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని తెలియజేసారు.ఈ ఘనమైన కార్యక్రమం శంషాబాద్ నియోజకవర్గంలో దేవేందర్‌కు అభినందనలతో కూడిన ప్రత్యేక సందర్భమైంది.

# వసంత్ విహార్ పేస్ 1కాలనీలో డ్రైనేజ్ సమస్యలపై దృష్టి

వసంత్ విహార్ పేస్ 1కాలనీ అభివృద్ధి చేస్తాం కార్పొరేటర్ బిఎంసి ఫ్లోర్ లీడర్ సూర్ణగంటి అర్జున్ ప్రజా గొంతుక / రంగారెడ్డి జిల్లా బ్యూరో

బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని వసంత్ విహార్ ఫేస్ 1 కాలనీలో నెలకొన్న డ్రైనేజ్ సమస్యలపై కార్పొరేటర్ బిఎంసి ఫ్లోర్ లీడర్ సూర్ణగంటి అర్జున్ ప్రత్యేక శ్రద్ధ చూపించారు. కాలనీ వాసులతో కలిసి సమస్యలను పరిశీలించి, అవసరమైన బడ్జెట్ ఎస్టిమేట్ చేయడం కోసం ఏర్పాట్లు చేశారు.కార్యక్రమంలో పాల్గొన్నవారు.కాలనీ అధ్యక్షులు యెన్నం కిష్టా రెడ్డి,వై. భీమ్ రెడ్డి,ఆమడపురం రాజు గౌడ్,కె. శ్రీ హర్ష,నారిమళ్ళ శ్రీనివాస్,పోచయ్య,ఎస్. శ్రీనివాస్ రెడ్డి,బాల్ రెడ్డి,సాయి రామ్,రోహిత్,విజయ్,ఇతర కాలనీవాసులుముఖ్యాంశాలు..కాలనీవాసుల సమస్యలు తెలుసుకోవడం, డ్రైనేజ్ సంబంధిత సమస్యలు, వాటి ప్రభావం, మరియు వెంటనే పరిష్కరించాల్సిన అంశాలపై కాలనీవాసుల నుంచి వివరాలను సేకరించారు.బడ్జెట్ అంచనా: సమస్యలను సమగ్రంగా అంచనా వేసి, వాటి పరిష్కారానికి తగిన బడ్జెట్ ప్రణాళికను సిద్ధం చేస్తున్నారు.సమస్యల పరిష్కారానికి హామీ: డ్రైనేజ్ సమస్యలను త్వరగా పరిష్కరించేందుకు కార్పొరేటర్ అర్జున్,శాశ్వత పథకాలను అమలు చేస్తామని కాలనీవాసులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమానికి కాలనీవాసులు ప్రశంసలు వ్యక్తం చేశారు. సూర్ణగంటి అర్జున్ నాయకత్వం ద్వారా సమస్యలపై వేగంగా చర్యలు తీసుకోవడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.సమస్యల పరిష్కారం కోసం వేగవంతమైన చర్యలు చేపడతామని కార్పొరేటర్ తెలిపారు, ఇది కాలనీలో నివసిస్తున్న ప్రజలకు మెరుగైన జీవన స్థితిని అందిస్తుందని ఆశిస్తున్నాం.



## ఘనంగా సావిత్రి బాయి పూలే 193వ జయంతి వేడుకలు

జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.
ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి)





శుక్రవారం, సావిత్రిబాయి పూలే జయంతి, జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో విద్యా శాఖ ఆధ్వర్యంలో విద్యా, సామాజిక సంస్కర్త, ఆధునిక భారత తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే 193వ జయంతి వేడుకలను నిర్వహించారు.ప్రధాన సమావేశ మందిరంలో జరిగిన ఈ కార్యక్రమంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నగేష్, ఇతర జిల్లా అధికారులు పూలమాలలువేసి ఘనంగానివాళు లర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ మహిళల అభ్యున్నతి కోసం కృషి చేయాలని, అప్పుడే ఆమె ఆశయ సాధనకు కృషి చేసినట్లు అవుతుందని అన్నారు. సావిత్రిబాయి సేవలను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం ఇకనుండి ఆమె జయంతిని పురస్కరించుకుని ప్రతియేటా జనవరి 3 వ తేదీన మహిళా ఉపాధ్యాయ దినోత్సవంనిర్వహించాలని నిర్ణయించిందని తెలిపారు.అనేక ఆంక్షలతో కూడిన నాటి సమాజంలోనూ తన భర్త జ్యోతిరావు పూలే ప్రోత్సాహంతో సావిత్రిబాయి చదువు నేర్చుకుని ఉపాధ్యాయురాలు అయ్యారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాధాకృష్ణ, జెడ్పి సీఈఓ ఎల్లయ్య, డిపిఓ యాదయ్య, ముఖ్య ప్రణాళిక అధికారి బద్రీనాథ్, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, యువజన క్రీడల నిర్వహణ అధికారి నాగరాజు, సంబంధిత ఇతర జిల్లా అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రి బాయి పూలే.194.వఘనంగా జయంతి

కామారెడ్డి మున్సిపల్ ఆవరణలో  సాప శివరాములు నేత బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు
ప్రజాగొంతుక. కామారెడ్డి ప్రతినిధి. 03/01/25.



సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా  రాష్ట్ర ప్రభుత్వం జనవరి 3 న మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా అధికారికంగా కార్యక్రమాన్ని నిర్వహించాలని ఉత్తర్వులు జారీ చేయడం హర్షణీయం అని,సావిత్రి బాయి జీవిత చరిత్ర ను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.మహిళల కోసం సావిత్రి బాయి ఎన్నో కార్యక్రమాలు నిర్వహించి మహిళలకు విద్యాబోధన చేయడం జరిగిందని తెలిపారు.తన భర్త జ్యోతిరావు పూలే సహకారంతో పాఠశాలలు ఏర్పాటు చేసి మహిళలకు విద్యాబోధన అందించడం జరిగిందని తెలిపారు. సావిత్రి బాయి నినాదర్శంగా తీసుకోవాలని అన్నారు. మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా సావిత్రి బాయి పనిచేశారని తెలిపారు. వెనుకబడిన తరగతుల కోసం ఆమె ఎంతో కృషి చేశారని వివరించారు.ఈ కార్యక్రమంలో సంక్షేమ సంఘం  జిల్లా అధ్యక్షులు సాప శివరాములు నేత,విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు నీల నాగరాజు ముదిరాజ్,బహుజన ఐక్య వేదిక జిల్లా కన్వీనర్ క్యాతం సిద్ధరాములు,సీహెచ్. రాజయ్య,మాజీ జెడ్పీటీసి కొత్తపల్లి మల్లన్న,ఆకుల బాబు,బీడీఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఆజాద్,బీవీఎం విఠల్,దుబాసి నరేందర్,పూల్ సింగ్,రాజేందర్,నవీన్,సూర్య తదితరులు పాల్గొన్నారు

## పెండింగ్ స్కాలర్షిప్స్,ఫీ
## రియంబర్స్మెంట్ విడుదల చేయాలి

### జనగామ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ కు వినతి



ప్రజాగొంతుక. ప్రతినిధి/జనగామ:బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య పిలుపు మేరకు జనగామ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్స్,ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని వివిధ డిమాండ్ లతో కూడిన వినతిపత్రాన్ని జిల్లా అడిషనల్ కలెక్టర్ పింకేష్ కుమార్ కు అందజేశారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్  చిర్ర వీరస్వామి,జిల్లా  ఉపాధ్యక్షులు నిమ్మల కుమారస్వామి మాట్లాడుతూ విద్యార్థుల ఫీజుల బకాయిలు వెంటనే చెల్లించాలన్నారు.ఇంటర్ చదివే విద్యార్థుల ఫీ రియంబర్స్మెంట్ ను 18 వందల నుండి రూ.15 వేలకు పెంచాలన్నారు.బి.సి. కాలేజీ హాస్టళ్లకు,గురుకుల పాఠశాలలకు స్వంత భవనాలు నిర్మించాలన్నారు.ఈ కార్యక్రమంలో మారబోయిన శ్రీనివాస్,సురేష్,రాజు,నరేష్,భాస్కర్ పాల్గొన్నారు.

## కుల గణను అడ్డుకుంటే  దేశ రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకున్నట్టే...

కుల గణన అడ్డుకునే వారి పై క్రిమినల్  కేసులను చేయాలి.
,,, కామారెడ్డి బిసి కుల సంఘాల డిమాండ్. ప్రజాగొంతుక . కామారెడ్డి ప్రతినిధి. 03/01/24.



కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో తేదీ 23 నవంబర్ 2024  ఉదయం 10 గంటలకు బీసీ సంఘాల కుల నాయకులు విలేకరుల సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో 1931  సంవత్సరంలో బ్రిటిష్ వారి యహంలో కుల గణన నిర్వహించడం జరిగింది. అప్పటినుంచి ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వాలు కుల గణన నిర్వహించకుండా పెరిగిన జనాభా దామాషా ప్రకారంగా బీసీల లెక్కపెట్టడం జరుగుతుంది.జనాభా లో 50 శాతం పైగా ఉన్న బిసిల సామాజిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితులు తెలుసుకుంటేనే దేశ, రాష్ట్ర అభివృద్ధి లో పాలుపంచుకుంటేనే మెజార్టీ ప్రజల దేశం అభివృద్ధి చెందుతుంది. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న సామాజిక, విద్య, రాజకీయ,ఆర్థిక, కుల ఆధారిత జనాభా గణనను బిసి సంఘాలుగా స్వాగతిస్తున్నము.ఇప్పటికైనా జనాభా లెక్కలు తీయడం వలన ప్రస్తుత బిసిల పరిస్థితి తెలిసే అవకాశం ఉంది.ఈ రోజు వరకు వరకు కుల గణనలో పాల్గొన్న బీసీ లకు ధన్యవాదాలు అలాగే మిగితా కుల గణన నమోదు చేసుకోలేని వారు  వెంటనే నమోదు చేసుకోవాలని అలాగే మన స్థితి గతులు తెలుసుకొని 56 కాలం కులంను కచ్చితంగా నమోదు చేసుకొనివాలని తెలియజేసారు.రాష్ట్రంలో కొన్ని రాజకీయ పార్టీలు కుల గణనుపై దుష్ప్రచారం చేస్తూ అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నాయి. వారు కులగనను అడ్డుకుంటే దేశ అభివృద్ధిని అడ్డుకున్నట్టే అని హెచ్చరించారు.కుల గణన ను అడ్డుకునే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి.ఈ కార్యక్రమంలో బిసి సంఘం జిల్లా అధ్యక్షులు  సాప శివ రాములు, నేత బహుజన ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ ఖ్యాతం సిద్ధ రాములు,కుర్మా సంఘం జిల్లా ప్రతినిధి వియం విఠల్, స్వర్ణకార సంఘం రాష్ట్ర కార్యదర్శి చేపూరి వెంకటస్వామి. ఎంబీసీ మొండి వారి సంఘం జిల్లా అధ్యక్షులు ఒంటెద్దు శ్రీనివాస్,మైనార్టీ అభివృద్ధి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షులు అంగునూరి శీను, బీసీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మడిపెద్ది వెంకట్, వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షులు శివరాత్రి రాజు, బీసీ సంఘం పట్టణ అధ్యక్షులు జరిగల్లా నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## తొలి భారతీయ మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే  194వ ఘన నివాళు లర్పించినతడ్కల్ క్లస్టర్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు లాల్ కుమార్ మాదిగ

ప్రజా గొంతుక న్యూస్





సంగారెడ్డి జిల్లా:జనవరి 03, కంగ్టి మండల పరిధిలోని తడ్కల్ క్లస్టర్ ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహం దగ్గర సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల ఘన నివాళులర్పించారు.తడ్కల్ క్లస్టర్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు లాల్ కుమార్ మాదిగ, ఉపాధ్యక్షులు ఎర్రోళ్ల అంజయ్య మాదిగ మాట్లాడుతూ..సావిత్రిబాయి పూలే (1831 జనవరి 3%-% 1897 మార్చి 10) భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయిని,రచయిత్రి,ఆమె నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన జ్యోతీరావ్ పూలే భార్య. కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమస్వరూపిణి.ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన ఆమె, తన భర్తతో కలసి 1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటగా బాలికల పాఠశాలను ప్రారంభించింది,కుల వ్యవస్థకు, పితృస్వామ్యానికి వ్యతిరేకంగా,శూద్రుల, అస్పృశ్యుల,మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేయటం తమ సామాజిక బాధ్యతగా ఆ దంపతులు విశ్వసించారు.నూతన వ్యవస్థ కోసం, ప్రాణాల్ని సైతం పణంగా పెట్టి సమష్టిగా పోరాటం చేసింది.సమాజంలోని కులతత్వం,పురుషాధిక్య ధోరణులు కలిగిన చాలామంది పండిత మేధావులందరికీ కూడా ఆమె కేవలం జ్యోతిరావు పూలే భార్యగా మాత్రమే తెలుసు.కానీ ఆమె ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు,పీడిత ప్రజలు ముఖ్యంగా స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి అని అన్నారు,ఈ కార్యక్రమంలో రమేష్ గౌడ్, మాణిక్ మాదిగ,తడ్కల్ క్లస్టర్ ఎమ్మార్పీఎస్ సాయ కార్యదర్శి చిలక గంగారాం మాదిగ,తడ్కల్ క్లస్టర్ డప్పుల అధ్యక్షులు యం.యాదయ్య మాదిగ,ఉపాధ్యక్షులు మోషే మాదిగ,డప్పుల ప్రధాన కార్యదర్శి లింగల గంగారం మాదిగ,జంగ్గి (బి)గ్రామ అధ్యక్షులు జబ్బ సాయిలు,ఘణపూర్ అధ్యక్షులు శ్రీను మాదిగ,చాప్ట (బి) గ్రామ ఉపాధ్యక్షులు మోజెస్ మాదిగ శ్రీకాంత్ మాదిగ,దేవదాస్ మాదిగ, మనోహర్ మాదిగ,సాయిలు మాదిగ,మేత్రి రాజు మాదిగ,మొగులయ్య మాదిగ,యోహాను మాదిగ,తదితరులు పాల్గొన్నారు.

# బహిరంగ ప్రదేశాల్లో మద్యం పై నిషేధాజ్ఞలు కోనసాగింపు.
# అనుమతి లేని డ్రోన్,డిజె సౌండ్స్ పై  చర్యలు.

ప్రజా గొంతుక న్యూస్/రామగుండం



సాధారణ పౌరులు ప్రధానంగా మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రామగుండం కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల,  పెద్దపల్లి జోన్ లలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం పై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను పొడిగిస్తున్నామని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్  ఒక ప్రకటనలో తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి మద్యం ప్రియులు పాల్పడుతున్న ఆగడాలపై పలు ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో ఈ చర్యలు తీసుకున్నామని తెలపడం జరిగిందని పేర్కొన్నారు. మద్యం సేవించి వీధుల్లో రోడ్లపైన అసభ్య పదజాలంతో మాట్లాడటం,  అన్ని వర్గాల ప్రజలకు ఇబ్బందిగా పరిణమి%శీ%చి%శీ%దని, మద్యం ప్రియులు ఆగడాలకు కళ్లెం వేయడంలో పాటు ప్రజల భద్రత రక్షణ కోసం నిషేధాజ్ఞలు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ నిషేధాజ్ఞలు 01-01-2025 నుండి 01-02-2025 వరకు కొనసాగుతాయని తెలిపారు. పరిస్థితుల ప్రభావం దృష్ట్యా  ఈ కాలం పరిమితి పొడిగించబడే  అవకాశం ఉందని అన్నారు. (భారతియ న్యాయ సంహిత) బి  ఎన్ ఎస్  223,  హైదరాబాద్ నగర పోలీసు చట్టం, 1348 ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి  హెచ్చరించారు .డీజే ,డ్రోన్ లపై నిషేధాజ్ఞలు పొడగింపు.రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల,  పెద్దపల్లి జోన్ లలో డీజే సౌండ్ ల వినియోగంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలు పొడగించమని  అని సిపి  తెలిపారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశామని అన్నారు. చిన్నపిల్లలు వృద్ధులు రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి  భంగం కలగకుండా,  శబ్ద కాలుష్యం నుంచి కాపాడేందుకు భారీ సౌండ్ లతో కూడిన డిజె సౌండ్ వినియోగం పై నిషేధాజ్ఞలు విధించారు. వివిధ కార్యక్రమాల సందర్భంగా ప్రజల సమీకరణ, ప్రదర్శనల కోసం డీజే సౌండ్ల్ వినియోగిస్తున్నారని అయితే వివిధ కార్యక్రమాల నిర్వహణకు మైక్ సెట్  వినియోగం తప్పనిసరి అని అనిపిస్తే సంబంధిత డివిజన్ ఏసిపి ల అనుమతి పొందాలని సూచించారు. ఏయే ప్రాంతాల్లో ఏ మేరకు ఏ స్థాయిలో మైక్ సెట్ లో వినియోగించాలో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ నిషేధాజ్ఞలు 01-01-2025 నుండి 01-02-2025 వరకు కొనసాగుతాయని తెలిపారు. పరిస్థితుల ప్రభావం ఈ కాలం పరిమితి పొడిగించబడే  అవకాశం ఉందని అన్నారు. (భారతియ న్యాయ సంహిత) బి ఎన్ ఎస్  223, హైదరాబాద్ నగర పోలీసు చట్టం, 1348 ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి  హెచ్చరించారు.

# ముద్దసాని నరసింహారెడ్డి మరణం గ్రామానికి తీరని లోటు

అంత్యక్రియల్లో పాల్గొన్న గ్రామ ప్రజలు
వలిగొండ జనవరి 3 ప్రజా గొంతుక ప్రతినిధి




వలిగొండ.మండలంలోని మొగిలిపాక గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ముద్దసాని నరసింహారెడ్డి పరమపదించడం గ్రామానికి తీరని లోటు అని గ్రామస్తులు తెలిపారు. గ్రామానికి ఆయన ఎంతో సేవ చేశారని, గ్రామ సర్పంచిగా హుందాతనంగా, న్యాయబద్ధంగా వ్యవహరించారని పలువురు కొనియాడారు. ఆయన అన్ని కులాల వారిని సమానంగా చూసిన గొప్ప మానవతావాదిగా పేద, ధనిక భేదం లేకుండా అందరికీ సమాన న్యాయం కోసం పాటుపడే గొప్ప నాయకుడిగా మొగిలిపాక గ్రామ ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడిగా నిలిచారని, ఇంత గొప్ప వ్యక్తిని కోల్పోవడం గ్రామానికి తీరని లోటు అని భావాతప్త హృదయాలతో ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని గ్రామ ప్రజలు కోరారు. అంత్యక్రియ కార్యక్రమంలో యాస సురేందర్ రెడ్డి, మామిడి వెంకట్ రెడ్డి, ముద్దసాని రాంచంద్రారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రమేష్ రెడ్డి, జయసింహారెడ్డి, మామిడి సత్తిరెడ్డి, పి ఎల్లయ్య, ఎం మల్లేష్, జె మల్లేష్, ఎం గోపాల్, ఎం పాపయ్య, జె నరసింహారెడ్డి, జె నరసింహ, మచ్చేందర్ రెడ్డి, రాంబాబు, మహేష్, జి సైదులు తదితరులు పాల్గొని కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.



# శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు ను కలిసిన మండల పాస్టర్స్ ఫెలోషిప్

ప్రజా గొంతుక న్యూస్ జనవరి 3 /భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



కొత్తగూడెం శాసనసభ్యులు కునం నేను సాంబశివరావును మర్యాదపూర్వకంగా కొత్తగూడెం పాల్వంచ చుంచుపల్లి లక్ష్మీదేవి పల్లి సుజాతనగర్ మండలాల పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు సెక్రటరీలు కలిసి ఆయనను శాలువాతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం క్రైస్తవులు ఎదుర్కొంటున్న సమస్య క్రైస్తవులకు కమ్యూనిటీ హాల్ నిర్మాణానికై వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు రెవరెండ్ జాన్ విల్సన్, కె ఏసుదాస్ సిహెచ్ సామెల్ ,జే థామస్, జె విజయ్ కుమార్, నాని మోజస్ ,టి ప్రశాంత్ దాస్ ,బెనర్జీ, వైస్ శామ్యూల్, పి సంపత్, సౌలు, టీ ఇమ్మానియేల్ ,ఇర్మియా పాల్గొన్నారు

# ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపి సన్మానించిన లయన్స్ క్లబ్ సభ్యులు. స్మశాన వాటిక అభివృద్ధికి సహకరించాలని వినతి.



ప్రజా గొంతుక న్యూస్/సుల్తానాబాద్

లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు కు శుక్రవారం మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు తో కలిసినూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు. అనంతరం పూసాల స్మశాన వాటిక పై వివరించారు. స్మశాన వాటికలో తీవ్ర ఇబ్బందికరంగా ఉందని స్నానాల ఘట్టాలు లేవని, నీటి సౌకర్యం లేదని విద్యుత్ సౌకర్యం సరిగా లేదని విద్యుత్ సౌకర్యాన్ని కల్పించాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే విజయ రమణారావు తక్షణమే విద్యుత్ శాఖ అధికారులు ఏ డి, ఏ ఈ లతో మాట్లాడి స్మశాన వాటికకు కావలసిన లైన్ విద్యుత్ సౌకర్యాన్ని కల్పించి విద్యుత్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అనంతరం విద్యుత్ అధికారులు స్మశాన వాటికను సందర్శించి తక్షణమే స్మశాన వాటికకు కావలసిన విద్యుత్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో , లయన్స్ డిస్టిక్ చీఫ్ కోఆర్డినేటర్ , వలస నీలయ్య, మాటేటి సంజీవ్, ప్రెసిడెంట్, ఎర్రబెల్లి సుధీర్ రావు, జూపల్లి తిరుమలరావు, గాదాసు రవి లతోపాటు పలువురు పాల్గొన్నారు.

# కేటీఆర్ కు శుభాకాంక్షలు తెలిపిన వలమల్ల కృష్ణ

హైదరాబాద్ జనవరి 3 ప్రజా గొంతుక డెస్క్



టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు అలాగే మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి అలాగే తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ ను టిఆర్ఎస్ పార్టీ ఉస్మానియా యూనివర్సిటీ రాష్ట్ర నాయకులు వలమల్ల కృష్ణ శుక్రవారం కలసి శుభాకాంక్షలు తెలిపారు

# గౌడ జనహక్కుల పోరాట సమితి అధ్యక్షులుగా కే ప్రవీణ్ గౌడ్?

ప్రజాగొంతుక (పాపన్నపేట)



గౌడజన హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షులుగా పాపన్నపేటకు చెందిన క్యాసగల్ల ప్రవీణ్ గౌడ్?,ఉపాధ్యక్షులుగా కుర్తివాడ ప్రసాద్ గౌడ్?,ప్రధాన కార్యదర్శిగా మహేష్ గౌడ్ ఎకగీవ్రంగా ఎన్నికైయ్యారు. ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు యెలికట్టె విజయ్ కుమార్ గౌడ్?, ప్రధాన కార్యదర్శి చంద్రం దుర్గాగౌడ్ సమక్షంలో శుక్రవారం పాపన్నపేట మండల గౌడజన హక్కుల పోరాట సమితి నూతన కమిటిని నియమించారు.మండల కమిటి అధ్యక్షులు క్యాసగల్ల ప్రవీణ్? గౌడ్,ఉపాద్యాక్షులుగా ప్రసాద్ గౌడ్?, ప్రధాన కార్యదర్శి మహెశ్ గౌడ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గా మల్లంపేటకు చెందిన మచ్చెంధర్ గౌడ్, కార్యదర్శి సాయి బాబా గౌడ్, కోషాధి కారి దున్న సాయి ప్రశాంత్ గౌడ్ నియమకం అయ్యారు. మా నియామకం పట్ల కృషిచేసిన రాష్ట్ర అధ్యక్షులు ,ప్రధాన కార్యదర్శులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం.

# తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, జనవరి 3 :




తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే జయంతి (జనవరి 03, 1831)ని పురస్కరించుకునిబీ మండల కేంద్రంలోని ఎంపీపీస్ శివ్వంపేట మరియు శ్రీరాంనగర్ పాఠశాలల్లో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర మహిళా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సావిత్రి బాయి పూలే గారికి ఘనంగా నివాళ్లు అర్పించి, పాఠశాలలోని మహిళా ఉపాధ్యాయులు శ్రీమతి అర్చన కుమారి, శ్రీమతి సుజాత, శ్రీమతి స్వప్న కుమారి లను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లక్ష్మణ రావు, రాజేంద్ర ప్రసాద్ లు పాల్గొన్నారు.

# ఘనంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవం.

ప్రజా గొంతుక న్యూస్/సుల్తానాబాద్

సావిత్రి బాయి పూలే జయంతిని పురస్కరించుకుని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్.ఎస్.ఎస్ ఆధ్వర్యంలో 'మహిళా ఉపాధ్యాయ దినోత్సవం' నిర్వహించారు.ఇంచార్జ్ ప్రిన్సిపాల్ జి. శ్రీధర్ విద్యార్థులను, అధ్యాపకులను ఉద్దేశిస్తూ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంసావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా 'మహిళా ఉపాధ్యాయ దినోత్సవం'గా ప్రకటించడం హర్షించదగ్గ విషయమని, మహిళా లోకానికి దక్కిన ఈ అపూర్వమైన గుర్తింపు యావత్తు దేశమే గర్వించదగ్గచారిత్రక సందర్భమని ఈ గుర్తింపును స్త్రీ లోకం మనసారా స్వీకరిస్తూ, విద్యార్థులు కూడా నూతనోత్తేజంతో మున్ముందు ఎన్నో విజయాలు సాధించి పురుషునితో సమానంగా సమాజ అభ్యున్నతి కోసం పాటుపడాలని తెలిపారు. ఈ సందర్భంగా మహిళ అధ్యాపకులు నిర్మల, అరుణ, మమతలను గౌరవప్రదంగా సన్మానించారు. విద్యార్థులు, అధ్యాపకులు మాట్లాడుతూ, పూలే దంపతుల ఆదర్శ జీవితం, సమాజానికి పాటుపడిన తీరును కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్ పి.ఓ సిహెచ్. ప్రభాకర్, లైబ్రేరియన్ శ్రీనివాస్, గణేష్, సునీల్, హరికృష్ణ, రమేష్, అర్జున్, రాజేందర్, రాజశేఖర్,విక్రమ్, సాయివంశీ పాల్గొన్నారు.





# ఇటీవల ప్రమాదవషత్తు మరణించిన కానిస్టేబుల్ దుర్గపతి కుటుంబ సభ్యులకు పోలీస్ కో-ఆపరేటివ్ సొసైటీ చెక్ అందజేత.

పోలీస్ కుటుంబాలకు అండగా నిలుస్తాం జిల్లా ఎస్.పి. డి. ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.యెస్. ప్రజాగొంతుక (మెదక్ ప్రతి నిది)

మెదక్ జిల్లాలోని మెదక్ టౌన్ పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తూ దుర్గపతి గారు తేది:07.ఆగస్టు 2024 న విధుల్లో బాగంగా అతని గ్రామం నుండి బయలుదేరి వస్తుండగా శునకాలు అడ్డు రావడంతో ద్విచక్ర వాహనం పై నుండి కింద పడి మరణించగా ఆయన భార్యకి16 లక్షల (16,00,000) విలువ చేసే పోలీస్ కో-ఆపరేటివ్ సొసైటీ చెక్కు ను శుక్రవారం రోజు జిల్లా ఎస్.పి. డి. ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.యెస్. కార్యాలయం లో వారికి అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా దుర్గపతి గారి కుటుంబ ప్రస్తుత స్థితిగతులను ఎస్పీ గారు అడిగి తెలుసుకోవడంతో పాటు, వారి కుటుంబానికి పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, ప్రభుత్వపరంగా అందాల్సిన ఇతర బెనిఫిట్లను తక్షణమే అందజేసేవిదంగా చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా అదనపు ఎస్పి, ఎస్.మహేందర్ గారు మరియు %ూూ వీ+%. మణి, పాల్గొన్నారు.



# సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా మహిళా ఉపాధ్యాయులకు సన్మానం.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, జనవరి 3 :

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సావిత్రి బాయి పులే గారి జయంతి సందర్భంగా చండి ఉన్నత పాఠశాల లో వున్న మహిళా ఉపాధ్యాయులను పుల మాల మరియు శాలువా తో పాఠశాల ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా వారు సావిత్రి బాయి పులే అప్పట్లో వున్న మూఢ నమ్మకాలకు వ్యతిరేకంగా ఉద్యమం చేసిన విధానం మరియు అగ్ర వర్ణాలను కాదని మొదటి పాఠశాల ఏర్పాటు చేసి మహిళ ల అభ్యున్నతి కోసం పాటు పడిన విధానాన్ని గుర్తు చేసుకున్నారు.సావిత్రి బాయి పులే ఆశయాల సాధనకు ఎస్సీ, ఎస్టి , బీసీ ,మహిళలు అభివృద్ధి చెందాలని పాఠశాల ప్రధాన ఉపాద్యాయులు సురేందర్ మరియు ఇతర ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు దయానంద్ రెడ్డి,అరుణ, సంతోష్ కుమార్,గౌరీ శంకర శర్మ,ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పుష్ప నారాయణ రావు,జీవ రత్నం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# వనమూల జాతరకి అందరికీ ఆహ్వానం

మాజీ సర్పంచ్ బండారి లావణ్య లింగం ముదిరాజ్
ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం జనవరి 03 చిక్కిరి శ్రీకాంత్

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో జనవరి 5 ఆదివారం రోజున వనముల జాతర, మరియు గంప జాతర, అని కూడా పిలుస్తారు.... తాతల కాలం నుండి వస్తున్నటువంటి ఈ ఆచారాన్ని నేటికీ ఆచరిస్తుండడం అలాగే కొనసాగుతూ వస్తుంది... డిసెంబర్ నెల 14వ తారీకు సంక్రాంతిని నిలబెట్టడం అని అంటారు.... అవన్నీ కూడా పీడ దినాలుగా భావిస్తారు.... అందుకనే సంక్రాంతి లోపు వంట వార్పు చెట్లలోనే ఉదయం నుంచి సాయంత్రం వరకు గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరూ.... ఆ రోజంతా ఆనందంగా గడిపి అక్కడ దగ్గర్లో ఉన్న అమ్మవారిని కోలుసుకొని మొక్కులు అప్పుజెప్పి అనంతరం అక్కడ వనభోజనాల కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది ఈ కార్యక్రమానికి గ్రామస్తులు పెద్దసంఖ్యలో పాల్గొనడం జరుగుతుంది మాజీ గ్రామ సర్పంచ్ బండారి లావణ్య లింగం ముదిరాజ్



# ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి

మహిళా అధ్యాపకులను సన్మానించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్





మునుగోడు నియోజకవర్గం లోని నాంపల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ ఆదర్శ పాఠశాలను సందర్శించి సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి. ఆదర్శ పాఠశాలలోని తరగతి గదులన్నీ కలియతిరిగి ఎంతమంది విద్యార్థులు విద్యార్థులచదువుతున్నారు. హాస్టల్లో ఎంతమంది విద్యార్థులు ఉంటున్నారనే విషయాలకు సంబంధించి ఆరా తీశారు.ఆదర్శ పాఠశాలకు కిచెను డైనింగ్ హాలు లేకపోవడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయని సిబ్బంది గౌరవ ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వెంటనే వాటిని మంజూరు చేయించి పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా భారతదేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఆదర్శ పాఠశాలలో పనిచేస్తున్న మహిళ ఉపాధ్యాయురాళ్ళకు సన్మానం చేశారు ఎమ్మెల్యే.విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మీ తల్లిదండ్రులు మిమ్మల్ని ఎంతో కష్టపడి చదివిస్తున్నారని చదువుతోపాటు సంస్కారాన్ని అలవర్చుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించి మీ తల్లిదండ్రుల పేరు ఈ ప్రాంత పేరు నిలబెట్టాలని సూచించారు.విద్యార్థులకు అధ్యాపకులకు అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

# సావిత్రి బాయి పూలే ను ఆదర్శంగా తీసుకోవాలి

ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్



చౌటుప్పల్ మండలం లింగోజీగూడెం జడ్పిఎచ్ఎస్ లో సావిత్రిబాయి పూలే జన్మదినోత్సవం పురస్కరించుకొని మన చౌటుప్పల్ మున్సిపాలిటి చైర్మన్ వెన్రెడ్డి రాజు మండల విద్యాది అధికారి గురువారవు ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ యొక్క సభకు కౌన్సిలర్ మల్లేష్ తదితరులు పాల్గొని సావిత్రిబాయి పూలే జన్మదినోత్సవం పురస్కరించుకొని వారి యొక్క ప్రాముఖ్యతను వారి యొక్క సమాజ సేవ వారు చేసినటువంటి సేవా కార్యక్రమాలు గురించి ప్రసంగించారు. పాఠశాల 10వ తరగతి విద్యార్థుల్ని దృష్టిలో పెట్టుకొని ఇంత మంచి పాఠశాల ఎక్కడ కూడా లేదు చౌటుప్పల్ మండలంలో ఇన్ని సౌకర్యాలు ఉన్న పాఠశాలను చూసి నేను ఎంతో తృప్తి చెందుతున్నాను. కూరెల్ల శ్రీనివాస్ సార్ వారిపై క నమ్మకంతో ఉపాధ్యాయులు యొక్క కృషితో మీ అందరూ కూడా పదవ తరగతి 100% ఫలితాలు సాధించి లింగోజిగూడెం ఒక సువర్ణ అక్షరాలతో లిక్కించాలని అనుకుంటున్నాను ఎవరైతే అత్యధిక మారకులు సంపాదించిన విద్యార్థులకు నా తరపున పదివేల16ల రూపాయలు ఇచ్చి ఇదే సభ పై మీ యొక్క అందరిని సన్మానించి నా యొక్క కృతజ్ఞతలు చెప్తాను కుంటాను ప్రభుత్వం వారు విద్య కోసం చాలా ఖర్చు చేస్తున్నది అప్పుడున్న ప్రభుత్వానికి ఇ ప్పుడన్న ప్రభుత్వానికి చాలా తేడా ఉన్నది మీకు ఎలాంటి సౌకర్యంగా కావాలన్నా కూడా ఎప్పటికప్పుడు ప్రభుత్వం సహాయం చేసుకుంటూ వస్తుంది అని వారు తన యొక్క అభిప్రాయాన్ని తెలియపరచారు ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఈ గురువా రావు గారు విద్యార్థుల యొక్క ప్రోత్సాహం ఎంతో చక్కగా ఉన్నది రెండు నెలలే పరీక్ష వుంది కాబట్టి మీరు చక్కగా చదివి ఏలాంటి టెన్షన్ లేకుండా అందరూ మంచి మార్కు లతో పాస్ అవుతారని అనుకుంటున్నాను ఈరోజు నుంచి సావిత్రిబాయి పూలే ను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.

# మహిళా ఉపాధ్యాయులకు సన్మానం మరియు అభినందన ఉత్సవం

ప్రజా గొంతుక న్యూస్ /చౌటుప్పల్




మాననీయ జ్యోతిబాయ్ పూలే జయంతిని పురస్కరించుకొని జాతీయమహిళా ఉపాధ్యాయ దినోత్సవను పురస్కరించుకొని తెలంగాణ ప్రభుత్వ గురుకుల బాలికల మరియు కళాశాలలో పాలకూర శివయ్య స్మారక ట్రస్ట్ ఆధ్వర్యంలో మహిళా ఉపాధ్యాయులకు అభినందన సన్మానం చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారుఈ కార్యక్రమమునకు పాలకూర శివయ్య స్మారక ట్రస్ట్ చైర్ పర్సన్ పాలకూర మురళి గౌడ్ అతిథిగా విచ్చేసి ఉపన్యసించారు ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయునిగా మహిళలకు పెద్ద ఎత్తున విద్యాబోధన గావించి మహిళా సాధికారిక కొరకు అవిశ్రాంతంగా కృషి చేసిన అభ్యుదయ మహిళ. వీరు మహిళా లోకానికి గొప్ప పేరు ప్రతిష్టలు తెచ్చారుగురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సరోజ అధ్యక్షతవహించారు. కార్యక్రమంలో ప్రముఖ సాహితి మూర్తి బడుగు శ్రీరాములు అతిధి గాపాల్గొని ప్రసంగించారు.జాతికి ఉపాధ్యాయులు మూల స్తంభాలు అని పేర్కొన్నారు.మాన్య సావిత్రిబాయి పూలే కి నివాళులు అర్పించారు. కార్యక్రమ ముఖ్య అతిథి డాక్టర్ శ్వేతా ప్రియాంక విచ్చేసి ప్రధాన ఉపన్యాసం చేశారు. సావిత్రిబాయి పూలే ఒక సంఘసంస్కర్త అని మహిళా విద్యాభ్యాసం కోసం కృషి చేశారని అన్ని రంగాలలో మహిళలు ఈరోజు మహిళలు ముందంజలో ఉండడానికి కారణం సావిత్రిబాయి పూలే అని పేర్కొన్నారుమహిళా ఉపాధ్యాయ దినోత్సవంను పురస్కరించుకొని పాలకుర్ల శివయ్య గౌడ్ స్మారక ఫౌండేషన్ చౌటుప్పల వారు 25 మంది మహిళా ఉపాధ్యాయులకు అభినందన ఉత్సవం నిర్వహించారు.

# ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ దశలవారీగా అమలు చేస్తాం.ఎమ్మెల్యే విజయ రమణారావు .

ప్రజా గొంతుక న్యూస్/సుల్తానాబాద్



రైతు కూలీలకు ఇచ్చిన మాట ప్రకారం త్వరలోనే రూ. 6 వేలు చెల్లించడం జరుగుతుందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. సుల్తానాబాద్ మండలం నారాయణ రావు పల్లి గ్రామం నుండి సాంబయ్య పల్లి గ్రామం వరకు రూ.1 కోటి వ్యయంతో నిర్మించనున్న బీటీ రోడ్డు పనులను శు క్రవారం ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ దశలవారీగా అమలు చేయడం జరుగుతుందన్నారు. రైతులకు ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ చేసినప్పటికీ బీఆర్ఎస్ పార్టీ లీడర్ అసత్యాలు ప్రచారం చేస్తూ ఉనికి కోసం ఆరాటపడుతున్నారని విమర్శించారు. దాదాపు ఒక్కో గ్రామంలో 80 శాతం మంది రైతులకు రుణమాఫీ చేయడం జరిగిందని స్పష్టం చేశారు. త్వరలోనే అన్ని గ్రామాల్లో లబ్ధి పొందిన రైతుల జాబితాను కూడా డిస్ప్లే చేస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఒకవైపు రుణమాఫీ పొందిన బీఆర్ఎస్ నాయకులు రుణమాఫీ జరగలేదంటూ రాద్ధాంతం చేస్తున్నారని ఎమ్మెల్యే మండిపడ్డారు. ప్రజలకు నిజనిజాలు అన్నీ తెలుసునని ఆయన స్పష్టం చేశారు. సన్న వడ్లకు క్వింటాలుకు రూ. 5 వందల చొప్పున చెల్లించిన ఘనత కూడా కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ వినుపాల ప్రకాష్ రావు, ఎంపీడీవో, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# సావిత్రి భాయి పూలే సేవలు మరువలేనివి

సావిత్రి భాయి పూలేను నేటి సమాజంలో ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలి

పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలచందర్ ప్రజా గొంతుక(ఘంటసాల పెంటయ్య):



వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండలం కొత్తపల్లి ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు కె.బాలచందర్ ఆధ్వర్యంలో భారత దేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు,చదువుల తల్లి సావిత్రి బాయి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించినారు. ఆమె జీవిత చరిత్రను నేటి సమాజంలో ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.సావిత్రి బాయి పూలే జన్మదినాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జనవరి 3న మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా అధికారికంగా నిర్వహించాలని ఉత్తర్వులు జారీచేయడంతో మహిళా దినోత్సవాన్ని జరుపుకోవడం జరిగిందని అన్నారు.సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పాఠశాల అధ్యాపకులతో కలిసి పూవుల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.తర్వాత పాఠశాలలో ఉన్న ఒకే ఒక్క మహిళ ఉపాధ్యాయురాలు బాలమణి ని శాలువాతో ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బాలచందర్ మాట్లాడుతూ మహిళల కోసం సావిత్రి బాయి ఎన్నో కార్యక్రమాలు నిర్వహించి మహిళలకు విద్యాబోధన చేయడం జరిగిందని తెలిపారు.తన భర్త జ్యోతిరావు పూలే సహకారంతో అనేక పాఠశాలలు ఏర్పాటు చేసి మహిళలకు విద్యాబోధన అందించడం జరిగిందని కొనియాడారు.సావిత్రి బాయి పూలేను ప్రతి ఒక్కరు నేటి సమాజంలో ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.భారతదేశంలోనే మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా సావిత్రి బాయి పనిచేశారని తెలిపారు.అణగారిన వర్గాల అభ్యున్నతి కొరకు ఆమె ఎంతో కృషి చేశారని వివరించారు.తర్వాత పాఠశాల అధ్యాపకులు పలువురు మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాలను అనేకంగా సావిత్రి బాయి నిర్వహించారని అన్నారు.పెద వర్గాలవారికి విద్యను అందించిన గొప్ప మహిళ మూర్తి అని అన్నారు.అనంతరం విద్యార్థులకు చాకులేట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు రాజు నాయక్,చందర్,హరిప్రసాద్, పాండు,ఘంటసాల పెంటయ్య,బాల్య, హన్మ్య,రాజా,కంప్యూటర్ అఖిల్,నర్సు వెంకటమ్మ, విద్యార్థులు,హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.



# చిత్తారమ్మ జాతర స్వర్ణోత్సవాలకు పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేయాలన్న ఎమ్మెల్యే..

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 - గాజులరామారం డివిజన్ శ్రీ చిత్తారమ్మా దేవి ఆలయంలో ఈనెల 17వ తేదీ నుండి 25వ తేదీ వరకు నిర్వహించనున్న జాతర స్వర్ణోత్సవ వేడుకల ఏర్పాట్లపై ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అధ్యక్షతన ఆలయ కమిటీ సభ్యులు వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సంధర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ....కోరినకొర్కెలు తీర్చే కొంగుబంగారంగా భక్తులతో పూజలందుకుంటున్న శ్రీ చిత్తారమ్మ దేవి జాతరకు ప్రతీయేటా హైదరాబాద్ నగరంలోని నలుమూలల నుంచి పెద్దసంఖ్యలో భక్తులు ఇక్కడికి విచ్చేస్తారని, గత బిఆర్ఎస్ ప్రభుత్వహయాంలో పెద్దలు కేసీఆర్ మార్గదర్శకత్వంలో గ్రామ దేవతల జాతరలకు పెద్దపీట వేస్తూ అంగరంగ వైభవంగా రాష్ట్రవ్యాప్తంగా జాతరలు నిర్వహించామని అన్నారు. ఇందులో భాగంగానే మేడారం సమ్మక్క - సారక్క జాతర, నాగోబా జాతర లకు జాతీయ స్థాయి గుర్తింపు తెచ్చిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిదన్నారు.ఈ సంవత్సరం నిర్వహించే శ్రీ చిత్తారమ్మ దేవి జాతర ప్రత్యేకమని స్వర్ణోత్సవ వేడుకలలో ముఖ్యంగా జాతర నిర్వహించే ఆదివారం రోజు భక్తులు అధిక సంఖ్యలో హాజరవుతారని, భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆర్టీసీ బస్సుల ఏర్పాటు, త్రాగునీటి సౌకర్యం, లైటింగ్ ఏర్పాటు, టెంపరరీ టాయిలెట్లు వంటి సదుపాయాలను ఏర్పాటుచేసి జాతరను విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.అంతకముందు ఆలయ కమిటీ సభ్యులు, పురోహితులు ఎమ్మెల్యే కు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలుకగా చిత్తారమ్మ దేవిని దర్శించుకున్న ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించగా ఆలయకమిటీ సభ్యులు ఎమ్మెల్యే ను శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, దేవాలయ చైర్మన్ కూన అంతయ్య గౌడ్, మున్సిపల్ ఉప కమిషనర్ మల్లారెడ్డి, జీడిమెట్ల ఆర్టీసీ డిపో మేనేజర్ ఆంజనేయులు, ట్రాఫిక్ సిఐ శ్రీనివాస్, జిహెచ్ఎంసీ ఈఈ కిష్టప్ప, ఎస్ఐ ప్రేమ్ సాగర్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# టిపిటిఎల్ఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా

సావిత్రిబాయి పూలే 194వ జయంతి సందర్భంగా గౌరవ సన్మాన సభ.

ప్రజా గొంతుక న్యూస్, (జనవరి 3) సూర్యాపేట:

పట్టణంలో తెలంగాణ ప్రైవేట్ టీచర్స్, లెక్చరర్స్ ఫెడరేషన్ టిపిటిఎల్ ఎఫ్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 194వ జయంతి ని శు క్రవారం ఘనంగా నిర్వహించారు. మహిళా హక్కుల నేత, ఆధునిక భారత విద్యా ఉద్యమ పితామహి సావిత్రిబాయి పూలే సేవలను గుర్తిస్తూ, ప్రైవేట్ రంగంలో పనిచేస్తున్న 95 మంది మహిళా ఉపాధ్యాయులను గౌరవసన్మానం చేశారు. ఈ కార్యక్రమం స్థానిక యుటిఎఫ్ కార్యాలయంలో నిర్వహించబడింది. చదువుల తల్లి సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు అర్పించి ఆమె సేవలను స్మరించారు. ఈ కార్యక్రమానికి టిపిటిఎల్ ఫ్ .జిల్లా అధ్యక్షుడు జె. నరసింహారావు అధ్యక్షత వహించారు.మల్లు లక్ష్మి (మహిళా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి):సావిత్రిబాయి పూలే విద్యా విప్లవంలో మహిళా హక్కుల కోసం చేసిన కృషిని వివరించారు.ప్రైవేట్ ఉపాధ్యాయుల సంక్షేమానికి వెల్ఫేర్ బోర్డు, హెల్త్ కార్డ్స్, ఇన్సూరెన్స్, మరియు ఐడీ కార్డ్స్ అవసరాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారు.సావిత్రిబాయి పూలే సేవలను ఆదర్శంగా తీసుకుని మహిళా సాధికారత కోసం నిరంతరం పనిచేయాలని పిలుపునిచ్చారు.ఏ విజయ్ కుమార్ గ టిపిటిఎల్ ఫ్ రాష్ట్ర కార్యదర్శిసావిత్రిబాయి పూలే ఆశయాలను ప్రతి ఉపాధ్యాయుడు అనుసరించాలని పిలుపునిచ్చారు.జనవరి 3ను ప్రైవేట్ ఉపాధ్యాయుల దినంగా గుర్తించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.డాక్టర్ సుప్రజ గారు (ప్రభుత్వ వైద్య నిపుణులు):సావిత్రిబాయి పూలే జీవిత మార్గదర్శకత్వం ప్రతి మహిళా ఉపాధ్యాయురాలికి స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు.ప్రైవేట్ ఉపాధ్యాయుల సంక్షేమ బోర్డు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి.ప్రతి ఉపాధ్యాయునికి హెల్త్ కార్డ్స్, ఇన్సూరెన్స్, మరియు ఐడీ కార్డ్స్ అందించాలి.సావిత్రిబాయి పూలే అవార్డును రాష్ట్ర స్థాయిలో ప్రారంభించి, మహిళా ఉపాధ్యాయులను గౌరవించాలి.జనవరి 3ను సావిత్రిబాయి పూలే జయంతిని అధికారిక దినంగా ప్రకటించాలి. ఉపాధ్యాయులపై అధిక పని ఒత్తిడి మరియు తక్కువ వేతనాలుఉపాధ్యాయుల హక్కులు, సంక్షేమం కోసం తగిన భరోసా లేకపోవడం.ప్రభుత్వ సంక్షేమ పథకాలలో ప్రైవేట్ ఉపాధ్యాయులకు సరైన ప్రాధాన్యత ఇవ్వకపోవడం.టిపిటిఎల్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సావిత్రిబాయి పూలే సేవలను గుర్తిస్తూ, ఆమె పేరుతో రాష్ట్ర స్థాయిలో 'సావిత్రిబాయి పూలే అవార్డులను' ప్రారంభించాలని, విద్యా రంగంలో విశేష సేవలు అందిస్తున్న మహిళా ఉపాధ్యాయులను గౌరవించాలంటూ తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ అండ్ లెక్చరర్స్ ఫెడరేషన్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం ద్వారా సావిత్రిబాయి పూలే ఆశయాలను ప్రజల్లోకి చేర్చడం, విద్యా, మహిళా సాధికారత కోసం చైతన్యం కలిగించడమే లక్ష్యమని టిపిటిఎల్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, లెక్చరర్లు, తదితరులు పాల్గొన్నారు..

# సావిత్రి భాయి పూలే సేవలు మరువలేనివి

సావిత్రి భాయి పూలేను నేటి సమాజంలో ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలిజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య గౌడ్  ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం జనవరి- 3- 25 చిక్కిరి.శ్రీకాంత్







రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య గౌడ్  ఆధ్వర్యంలో భారత దేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు,చదువుల తల్లి సావిత్రి బాయి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించినారు. ఆమె జీవిత చరిత్రను నేటి సమాజంలో ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.సావిత్రి బాయి పూలే జన్మదినాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జనవరి 3న మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా అధికారికంగా నిర్వహించాలని ఉత్తర్వులు జారీచేయడంతో మహిళా దినోత్సవాన్ని జరుపుకోవడం జరిగిందని అన్నారు.సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పాఠశాల అధ్యాపకులతో కలిసి పూవుల మాల వేసి ఘనంగా నివాళు లు అర్పించారు.తర్వాత పాఠశాలలో ఉన్న ఒకే ఒక్క మహిళ ఉపాధ్యాయురాలను శాలువాతో ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య గౌడ్మాట్లాడుతూ.... మహిళల కోసం సావిత్రి బాయి ఎన్నో కార్యక్రమాలు నిర్వహించి మహిళలకు విద్యాబోధన చేయడం జరిగిందని తెలిపారు.తన భర్త జ్యోతిరావు పూలే సహకారంతో అనేక పాఠశాలలు ఏర్పాటు చేసి మహిళలకు విద్యాబోధన అందించడం జరిగిందని కొనియాడారు.సావిత్రి బాయి పూలేను ప్రతి ఒక్కరు నేటి సమాజంలో ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.భారతదేశంలోనే మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా సావిత్రి బాయి పనిచేశారని తెలిపారు.అణగారిన వర్గాల అభ్యున్నతి కొరకు ఆమె ఎంతో కృషి చేశారని వివరించారు.తర్వాత పాఠశాల అధ్యాపకులు పలువురు మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాలను అనేకంగా సావిత్రి బాయి నిర్వహించారని అన్నారు.పెద వర్గాలవారికి విద్యను అందించిన గొప్ప మహిళ మూర్తి అని అన్నారు.అనంతరం విద్యార్థులకు చాకులేట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థినిలు, పాల్గొన్నారు

# కన్నుల పండుగ లాగా 16వ మహా పడిపూజ

జనసంద్రంగా మారిపోయినా పెద్దపులి నాగారం హనుమాన్ టెంపుల్ దేవాలయం
ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం జనవరి-03-25 చిక్కిరి శ్రీకాంత్



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో 16వ మహా పడిపూజ కార్యక్రమం మాజీ సర్పంచ్, మాజీ ఎంపీపీ, బిజెపి చేవెళ్లే పార్లమెంట్ ఇంచార్జ్, కుండే వెంకటేష్ ఆధ్వర్యంలో  అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున రావడం జరిగింది అలాగే ఇరుముడి కార్యక్రమం నిర్వహించడం జరిగింది మరియు అనంతరం అన్నప్రసాద కార్యక్రమం బ్రహ్మాండంగా నిర్వహించడం జరిగింది శబరిమల యాత్రకు అయ్యప్ప స్వాములు బయలుదేరుతున్న సందర్భంగా.... భక్తులు పెద్ద ఎత్తున బ్రహ్మరథం పట్టారు.. అయ్యప్ప మాల ధరించినటువంటి అయ్యప్ప స్వాములు ఆటపాటలతో ముందుకు కొనసాగుతున్న కొద్ది భక్తులు పెద్ద ఎత్తున ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొని వీక్షించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమాన్ని ఇంత విజయవంతం చేసినందుకు గాను మాజీసర్పంచ్, మాజీ ఎంపీపీ, బిజెపి చేవెళ్ల పార్లమెంట్ ఇంచార్జ్, కుండే వెంకటేష్, గ్రామస్తులకు అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు  యొక్క మహా పడిపూజ కార్యక్రమంలో పెద్దపులి నాగారం గ్రామస్తులు, నందు పల్లి గ్రామస్తులు, పడమటి తండా గ్రామస్తులు, ఏనుగు చెరువు తండా వాసులు, తీయలకుంట తండా వాసులు, గ్రామ పెద్దలు యువకులు మహిళ భక్తులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది

# టీఎస్ఎస్ఓ ఘనంగా క్రాంతి జ్యోతి చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జయంతి  వేడుకలు

ముఖ్య అతిథిగా టీఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మీనివాస్



శంషాబాద్ ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలో టి ఎస్ ఎస్ ఓ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మి నివాస్, మాట్లాడుతూ....... మహిళల అభ్యున్నతికి దారి చూపిన మార్గదర్శి, గొప్ప సంఘసంస్కర్త, స్ఫూర్తి ప్రదాత,  కులవివక్ష పితృస్వామిక పేదలపై పోరాడిన వీరనారి విద్యతోనే వనితకు విముక్తి సాధ్యమన్న సామాజిక సంస్కర్త ఆధునిక భారత మొదటి మహిళా ఉపాధ్యాయురాలు, ఆడబిడ్డలకు అన్ని రంగాల్లో ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు వీలుగా వారిలో నైపుణ్యాల వృత్తికి పలు కార్యక్రమాలు చేపట్టిన మహిళ, సమాజంలో గొప్ప మార్పుకు సావిత్రిబాయి పూలే పునాది వేశారని అలాగే రాష్ట్ర ప్రభుత్వం మహిళ విద్యకు ప్రాధాన్యం కల్పించి వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఈ సందర్భంగా మాట్లాడుతూ బహుజనుల పాలిట చదువుల తల్లి కి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో  కళాశాలల సిబ్బంది టీఎస్ఎస్ఓ శంషాబాద్ కమిటీ సభ్యులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పిఆర్టియు టిఎస్ క్యాలెండర్  ఆవిష్కరణ

ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్



చౌటుప్పల్ మండల వనరుల కేంద్రంలో మండల విద్యాశాఖ అధికారి చేతుల మీదుగా పిఆర్టియు టీఎస్ క్యాలెండర్ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్ని అభివృద్ధి చేయడానికి ఉపాధ్యాయులు అందరూ పాల్గొనాలని తెలియజేశారు. అదే విధంగా పాఠశాలలో కనీస వసతులు ప్రభుత్వము కల్పిస్తున్నందున ఉపాధ్యాయులు వాటిని సద్వినియోగం చేసుకుంటూ మన పాఠశాలకు వచ్చేటటువంటి బడుగు బలహీన వర్గాల విద్యార్థుల యొక్క విద్యాభివృద్ధికి శాశక్తుల ఉపాధ్యాయులు కృషి చేయాలని తెలియజేశారు.మాజీ ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు  కోమటిరెడ్డి నర్సింహా రెడ్డి మాట్లాడుతూ సంఘం ఎల్లప్పుడూ ఉపాధ్యాయ యొక్క సమస్యలు సాధించడానికి ముందుంటుందని రాష్ట్రంలో ఉపాధ్యాయుల అభ్యున్నతికి పాటుపడేది ఎల్లప్పుడూ ముందుండి రాష్ట్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటూ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరిస్తున్నటువంటి ఏకైక సంఘం పిఆర్టియు టీఎస్ అని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు కోమటిరెడ్డి మాధవ రెడ్డి ప్రధాన కార్యదర్శి శెట్టి శ్రీనివాస్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు పురుషోత్తం రెడ్డి రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గడ్డంభాస్కర్  వర్కృబిక్కు మేడి యాదయ్య గౌరవ అధ్యక్షులు శ్రీపతి నర్సయ్య , భాస్కర్ రెడ్డి, విజయమ్మ, నరేష్ రెడ్డి ,లింగయ్య, లక్ష్మణ్ నాయక ,తేజ  ,ఉస్మాన్, విశ్వనాథం, సరిత ,వెంకటేశ్వరరావు, దేవేందర్ , భాస్కర్, నాగమణి, వసంత, మారయ్య, శ్రీదేవి, రమణి, జానకి, వేణు,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా సావిత్రిబాయి పూలె జయంతి.. : కార్పొరేటర్లిరాగం నాగేందర్ యాదవ్

శేరిలింగంపల్లి ప్రతినిది, జనవరి 03 (ప్రజాగొంతుక):



సావిత్రిబాయి ఆశయాల సాధనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని శేరిలింగంపల్లి డివిజన్  కార్పొరేటర్  రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. శేరిలింగంపల్లి డివిజన్ సురభి కాలనీ ఎంపిపిఎస్ పాఠశాలలో సామాజిక ఉద్యమకారిణి సావిత్రిభాయి పూలె జయంతిని పురస్కరించుకుని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంను మదర్ సేవ సమితి ట్రస్ట్ ఛైర్మెన్ బద్దం కొండల్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి కార్పొరేటర్  రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపిపిఎస్ పాఠశాల మహిళా ఉపాధ్యాయులకు కార్పొరేటర్  శాలువా కప్పి, పూలమాల వేసి ఘనంగా సత్కరించారు. కార్పొరేటర్ గారు మాట్లాడుతూ..సావిత్రిబాయి పూలె ఆశయాల సాధనకు గౌరవ ముఖ్యమంత్రి  రేవంత్ రెడ్డి  ప్రభుత్వం కట్టుబడి ఉందని కార్పొరేటర్ పేర్కొన్నారు. భారతీయ సమాజంలో గొప్ప మార్పులకు సావిత్రిబాయి పూలే పునాది వేశారని, మహిళా విద్యకు ప్రాధాన్యత కల్పించారని, అణచివేతకు గురైన వర్గాలకు న్యాయం అందించేందుకు జీవితాన్ని అర్పించారని కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఆడబిడ్డలకు అన్ని రంగాల్లో ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు వీలుగా వారిలో నైపుణ్యాల వృద్ధికి పలు కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. మహిళలను విద్యావంతులను చేయడానికి సావిత్రిబాయి పూలె ఎంతో శ్రమించారని ఆమె త్యాగానికి, కృషికి గుర్తింపుగా రాష్ట్రవ్యాప్తంగా సీఎం గారి ఆదేశాల మేరకు మహిళా టీచర్లు సావిత్రిబాయి జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ఏటా జరుపుకోవాలని కార్పొరేటర్ గారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాపిరెడ్డి కాలనీ మదర్ సేవా సమితి ట్రస్ట్ చైర్మన్ బద్దం కొండల్ రెడ్డి, కేంద్ర సాహిత్య పురస్కార అవార్డు గ్రహిత ప్రొఫెసర్ పసునూరి రవీందర్, ఎంపిపిఎస్ పాఠశాల హెచ్ఎం పాండురంగ రెడ్డి, వార్డ్ మెంబర్ శ్రీకళ, ఎంపిపిఎస్ మాజీ ఎస్ఎంసీ ఛైర్మెన్ బస్వరాజ్, దేవదాస్, సురభి కాలనీ ప్రెసిడెంట్లు చంద్రశేఖర్, వెంకట్ రెడ్డి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అశ్రఫ్, మౌనిక, వనిత, మాధవి, విజయ, మహేశ్వరి, మల్లికాంబ, పూజిత, మరియు వేణు, గోపాల్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, షఫీ, ఎం కొండల్ రెడ్డి, కుమార్, ప్రవీణ్, రమణ రెడ్డి, నరసింహ, తుకారామ్ తదితరులు పాల్గొన్నారు.

# 3 వ రోజు మోకాళ్లపై నిలబడి వినూత్న నిరసన తెలిపిన హమాలీ కార్మికులు

హమాలీల సమ్మె పై అధికారులు స్పందించాలి./ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్
ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్




సివిల్ సప్లయి హమాలీ కార్మికులకు పెంచిన కూలీ రెట్ల జి. ఓ ను విడుదల చేయాలని గత 3 రోజులుగా  హమాలీ కార్మికులు నిరవధిక సమ్మె నిర్వహిస్తున్న నేటికీ అధికారులు స్పందించకపోవడం విచారకరమని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ అన్నారు.శుక్రవారం రోజున సివిల్ సప్లయి హమాలీస్ యూనియన్(ఎ ఐ టి యు సి )ఆధ్వర్యంలో పెంచిన కూలి రేట్ల జి.ఓ ను విడుదల చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా చేస్తున్న నిరవధిక సమ్మె 3వ రోజు యధావిధిగా కొనసాగింది. ఈ సందర్భంగా 3వ రోజు చౌటుప్పల్ గోడౌన్ వద్ద హమాలీల సమ్మెకు ఇమ్రాన్ మద్దత్తు తెలిపి మాట్లాడుతూ పెంచిన కూలి రెట్ల జీవో విడుదల చేయాలని కార్పొరేషన్ రాష్ట్ర కమిషనర్ కి మరియు సంబంధిత అధికారులకు  18.12.2024 నాడు సమ్మె నోటీస్ ఇచ్చిన నేటికీ స్పందించలేదని, హాస్టళ్లకు మరియు స్కూళ్లకు బియ్యం వేయాలని సాకుతో అధికారులు హమాలీ కార్మికులపై ఒత్తిడి చేస్తున్నారని ఇది సరైన పద్ధతి కాదని అయన అన్నారు. గత 3 నెలల క్రితం తేదీ 4 10 2024 నాడు సివిల్ సప్లయి కమిషనర్ గారి సమీక్షంలో జరిగిన చర్చలకు  సంబంధించిన జీవో కాపీ విడుదల చేసే వరకు సమ్మె ఎదవిదిగా కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో  ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు పిల్లి శంకర్  ఏఐటీయూసీ మండల అధ్యక్షులు టంగుటూరి రాములు, ఏఐటీయూసీ నాయకులు ఎండీ రెహ్మాన్, హమాలీ యూనియన్ నాయకులు బోదుల యాదయ్య, కొక్కు సైదులు, కె. శంకరయ్య, ఈశ్వర్, వెంకటయ్య, లింగస్వామి, శ్రీకాంత్, సంజీవ, స్వామి, మహేష్, స్వీపర్ ధనమ్మ  తదితరులు పాల్గొన్నారు.

# శబరిమల యాత్రకు బయలుదేరిన స్వాములకు ప్రజా గొంతుక న్యూస్ రిపోర్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు

కన్నుల పండుగలా 16వ మహా పడిపూజ కార్యక్రమం  జనసంద్రంగా మారిపోయినా పెద్దపులి నాగారం హనుమాన్ టెంపుల్ దేవాలయం ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం జనవరి-03-25 చిక్కిరి శ్రీకాంత్



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో 16వ మహా పడిపూజ కార్యక్రమం మాజీ సర్పంచ్, మాజీ ఎంపీపీ, బిజెపి చేవెళ్లే పార్లమెంట్ ఇంచార్జ్, కుండే వెంకటేష్ ఆధ్వర్యంలో  అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున రావడం జరిగింది అలాగే ఇరుముడి కార్యక్రమం నిర్వహించడం జరిగింది మరియు అనంతరం అన్నప్రసాద కార్యక్రమం బ్రహ్మాండంగా నిర్వహించడం జరిగింది శబరిమల యాత్రకు అయ్యప్ప స్వాములు బయలుదేరుతున్న సందర్భంగా.... భక్తులు పెద్ద ఎత్తున బ్రహ్మరథం పట్టారు.. అయ్యప్ప మాల ధరించినటువంటి అయ్యప్ప స్వాములు ఆటపాటలతో ముందుకు కొనసాగుతున్న కొద్ది భక్తులు పెద్ద ఎత్తున ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొని వీక్షించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమాన్ని ఇంత విజయవంతం చేసినందుకు గాను మాజీసర్పంచ్, మాజీ ఎంపీపీ, బిజెపి చేవెళ్ల పార్లమెంట్ ఇంచార్జ్, కుండే వెంకటేష్, గ్రామస్తులకు అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు  యొక్క మహా పడిపూజ కార్యక్రమంలో పెద్దపులి నాగారం గ్రామస్తులు, నందు పల్లి గ్రామస్తులు, పడమటి తండా గ్రామస్తులు, ఏనుగు చెరువు తండా వాసులు, తీయలకుంట తండా వాసులు, గ్రామ పెద్దలు యువకులు మహిళ భక్తులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది

# నాగారం మున్సిపల్ వార్డులలో 156.20 లక్షల రూ.. తో అభివృద్ధి పనులకు శ్రీకారం

ప్రజాగొంతుక న్యూస్ జనవరి 03, నాగారం ప్రతినిధి.



మేడ్చల్ జిల్లా, నాగారం మున్సిపల్ పలు వార్డులో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మేడ్చల్ మల్కాజ్గిరి ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవం, శంకుస్థాపన చేయడం జరిగింది. దీనిలో భాగంగా నాగారం మున్సిపల్ పరిధిలో 5,6,7 వార్డులో 156.20 రూ..లక్షలతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం అలాగే శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో నాగారం చైర్పర్సన్ కౌకుట్ల చంద్ర రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఎస్ భాస్కర్ రెడ్డి, వైస్ చైర్పర్సన్ బండారి మల్లేష్ యాదవ్, స్థానిక కౌన్సిలర్లు అన్నం రాజు, లావణ్య శ్రీనివాస్, కౌకుట్ల అనంత్ రెడ్డి, గూడూరు సబిత ఆంజనేయులు గౌడ్ తో పాటు వివిధ వార్డుల కౌన్సిలర్లు, కోఆప్షన్ మెంబర్స్, మున్సిపల్ అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఆర్డీఆర్ ను కలిసిన పిల్లలమర్రి నాయకులు

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:

మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సూర్యాపేట నియోజకవర్గ ఇన్చార్జి రాంరెడ్డి దామోదర్ రెడ్డి సూర్యాపేట మున్సిపల్ పరిధిలోని పిల్లలమర్రి గ్రామానికి చెందిన నాయకులు పీసీసీ సభ్యులు, పబ్లిక్ క్లబ్ సెక్రటరీ కొప్పుల వేణారెడ్డి తో కలిసి హైద్రాబాద్ లో శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కలిసిన వారిలో నాయకులు గవ్వా వెంకట్ రెడ్డి, మాలి మధుసూదన్ రెడ్డి, రాయల సైదులు తదితరులు ఉన్నారు.

## నల్లగండ్లలో సావిత్రిబాయి పూలే జయంతి.... ఘనంగా నివాళులు అర్పించిన జగదీశ్వర్ గౌడ్

శేరిలింగంపల్లి ప్రతినిది, జనవరి 03 (ప్రజాగొంతుక):



సామాజిక సంస్కర్త, ఆధునిక భారత తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి నల్లగండ్ల గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ నియోజకవర్గ నాయకులతో కలిసి నివాళులు అర్పిచారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్యామ్,లోకేష్,భుజంగం,శేరిలింగంపల్లి యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శివానంద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## బీఎస్పీ ఆధ్వర్యంలో ఘనంగా సావిత్రిబాయి పూలే 194 వ జయంతి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం సావిత్రి బాయి పూలే 194 వ జయంతి కార్యక్రమం బహుజన్ సమాజ్ పార్టీ చర్ల మండల అద్యక్షుడు చల్లగుండ్ల సతీష్ చౌదరి ఆద్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అథిధిగా విచ్చేసిన బిఎస్పీ భద్రాచల నియోజక వర్గ ప్రధాన కార్యదర్శి సామల ప్రవీణ్ మాతా సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్లు అర్పించడం జరిగింది. వేల సంవత్సరాలు గా చదువు నిషేదించబడిన బహుజన జనజాతులైన ఎస్సి,ఎస్టి,బిసి,మతమైరాటీ ప్రజలు,మహిళలకు చదువు చెప్పి వారిని విజ్ఞాణ వంతులు గా తీర్చిదిద్ది తరతరాల వివక్షతను వారే ఎదిరించి నిలబడేలా తీర్చిదిద్దిన మహా సాధ్వి మాతా సావిత్రి బాయి పూలే అని,తన భర్తగారైన మహాత్మా పూలే ద్వారా చదువుకుని ఆయన ప్రారంభించిన సత్యశోదక్ సమాజ్ ద్వారా దేశంలో అనేక పాఠశాలలు,హాస్టల్లు నిర్వహించి అజ్ఞానం అలముకుని ఉన్న సమాజాన్ని బాగు చేసిన దార్శనికురాలని అన్నారు. సమాజంలో కులం ద్వారా ఉన్న అసమానతలను సాదించిన విధ్య ద్వారా తెలుసుకుని,చైతన్య వంతులై సమసమాజ స్థాపనకు నడుంబిగించడమే ఆవిడకు మనం ఇచ్చే ఘన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిఎస్పీ చర్ల మండల అధ్యక్షులు చల్లగుండ్ల సతీష్ చౌదరి చర్ల మండలం ప్రధాన కార్యదర్శి కొండా కౌషిక్,పలువురు బిఎస్పీ నాయకులు సావిత్రి బాయి పూలే చిత్ర పటానికి పూలు వేసి ఘనంగా నివాల్లు అర్పించారు.

## సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా మహిళా ఉపాధ్యాయులకు సన్మానం.

ప్రజా గొంతుక న్యూస్, గుర్రంపోడు

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సావిత్రి బాయి పులే జయంతి సందర్భంగా మండలంలోని కొప్పోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో గుర్రంపోడు మండలంలో ఉన్న మహిళా ఉపాధ్యాయులను మండల విద్యాధికారి నోముల యాదగిరి శాలువా తో ఘనంగా సన్మానించారుఈ సందర్భంగా మండల విద్యాధికారి నోముల యాదగిరి మాట్లాడుతూ సావిత్రి బాయి పులే అప్పట్లో వున్న మూడ నమ్మకాలకు వ్యతిరేకంగా ఉద్యమం చేసిన విధానం మొదటి పాఠశాల ఏర్పాటు చేసి మహిళ ల అభ్యున్నతి కోసం పాటు పడిన విధానాన్ని గుర్తు చేశారు. అంతకుముందు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో పిఆర్టియు మండల శాఖ అధ్యక్ష కార్యదర్శులు ఎండి గౌస్ మొయినుద్దీన్ మధుసూదన్ రెడ్డి యుటిఎఫ్ మండల శాఖ అధ్యక్షుడు కే మధుసూదన్ బొంగరాల నాగయ్య మహిళ ఉపాధ్యాయులు పాల్గొన్నారు





## పదవీ విరమణ సహజం

ఆర్డీవో వేణుమాధవ్ ఘనంగా తీగలపల్లి రేణుకా దేవి పదవి విరమణ సన్మాన మహోత్సవం ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:

ఉద్యోగంలో పదవీ విరమణ సహజమని ఆర్డిఓ వేణుమాధవ్ అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కృష్ణ టాకీస్ సమీపన ఎంఐఎం ప్రభుత్వ పాఠశాలలో తీగలపల్లి రేణుకాదేవి ఉద్యోగ పదవీ విరమణ సన్మాన మహోత్సవాన్ని జనవరి 2 శుక్రవారం పూలే జన్మదిన సందర్భంగా నిర్వహించుకోవడం ఎంతో గర్వకారణం అని ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ పొందుతూ 45 సంవత్సరాలు ఉపాధ్యాయురాలు గా విధులలో ఎలాంటి ఆటంకాలు కలవకుండా పాఠశాలకు హాజరై తమవంతుగా విద్యార్థుల భవిష్యత్తుకు పునాదులు వేసి మంచి జ్ఞానాన్ని అందించడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో ప్రాముఖ్యమైనదని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో తీగలపల్లి రేణుకా దేవి వెంకటాచారి కోడలు డిప్యూటీ కలెక్టర్ హైదరాబాద్ ఎస్ రాజేశ్వరి.ఎంఏఎం పాఠశాల ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు జే యాకయ్య, ప్రభాకర్ రెడ్డి, కృష్ణమూర్తి,మహేష్, మురళి, వెంకటేశ్వర్లు,నాగ బ్రహ్మచారి, సుమలత, రాధిక,ఉమారాణి విద్యార్థినీ విద్యార్థులు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహర్ వీరుల పోరాటం మరువలేనిది

హైదరాబాద్ జనవరి 3 ట్యాంక్ బండ్.ప్రజా గొంతుక డెస్క్



హైదరాబాద్లోని లోయర్ ట్యాంక్ బండ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర సమతా సైనిక్ దళ్ ఆధ్వర్యంలో భీమా కోరేగావ్ మహర్ యుద్ధ వీరులకు ఘన నివాళులు అర్పించారు. అనంతరం సమతా సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షులు గుజ్జుక మల్లన్న మాట్లాడుతూ భీమా కోరేగాం యుద్ధం జనవరి ఒకటవ తేదీన 1818 సంవత్సరంలో ఐదు వందల మహర్ సైన్యం 28 వేల మంది పీష్వా సైన్యంపై చేసిన యుద్ధంలో మహర్ సైనికులు విజయం సాధించిన సందర్భంగా మహారాష్ట్ర పూణే నగరంలో భీమా నది ఒడ్డున నిర్మించిన మహర్ యుద్ధ వీరుల ద్వారా అంటరాని కులాలకు విద్య అభ్యసించే అవకాశం మరియు అంటరాని జాతులకు మానవ హక్కుల పొందే అవకాశం లభించింది మహర్ వీరుల పోరాటాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సమతా సైనిక్ దళ్ జిల్లా నాయకులు నారమళ్ళ నరసింహ, పెరుమాండ్ల యాదగిరి, బోడ విజయ్ కుమార్ మరియు సమతా సైనికల్ మార్షల్ ఆర్. పవన్ కుమార్, కె. నాగేష్, వి. బాబు రావు, ఎన్. రత్నయ్య, ప్రశాంత్, ఎన్. ఎల్లేష్ వి. ప్రణయ్, వి. అశోక్, కె వెంకటేష్, డి. రామచందర్, కె.శేఖర్, ఎం. రామచందర్, డి. లింగయ్య, పి. బంగారయ్య తదితరులు పాల్గొన్నారు.



## విఠల్ దాస్ గురు స్వామి కిట్టు ఆధ్వర్యంలో, ఇరుముడి కార్యక్రమం

ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో

మహేశ్వరం మండలం కొలపడకల్ గ్రామంలోని వేణుగోపాల స్వామి దేవాలయంలో విఠల్ దాస్ స్వామి, గురు స్వామి కిట్టు ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి పూజ, ఇరుముడి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. హరికిషన్ గౌడ్ గురుస్వామి, శ్రీశైలం గురు స్వామి, నరసింహ గౌడ్ గురు స్వామి, ఆధ్వర్యంలో 41 రోజులు అయ్యప్ప మాల ధరించి దీక్షను పూర్తిచేసిన భక్తులు శబరిమలకు ఇరుముడి పూజతో బయలుదేరారు. ఈ సందఠరేగా గ్రామ ప్రజలు అయ్యప్ప స్వామికి విజయయాత్ర సాఫల్యంగా పూర్తి చేసుకుని తిరిగి రావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు, బంధుమిత్రులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని, అయ్యప్ప స్వామి ఇరుముడి కార్యక్రమం లో పాల్గొన్నారు. భక్తులంతా అయ్యప్ప స్వామి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ పూజ కార్యక్రమానికి పలువురు ప్రముఖులు హాజరై భక్తులకు మద్దతు అందించారు. భక్తి భావంతో జరిగిన ఈ కార్యక్రమం గ్రామంలో ఆధ్యాత్మికతను మరింతగా పెంచింది.

## శ్రీ అయ్యప్ప పూజ, ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విషువర్ధన్ రెడ్డి

ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో



కొత్తూరు మండలం పెంజర్ల గ్రామంలోని అనంత పద్మనాభ స్వామి దేవాలయంలో అయ్యప్ప స్వామి పూజ,ఇరుముడి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందఠరేగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విషు?వర్ధన్ రెడ్డి ఈ కార్యక్రమానికి హాజరై, పూజలో పాల్గొన్నారు. అయ్యప్ప స్వామి ఆశీస్సులు తీసుకుంటూ భక్తులతో సాన్నిహిత్యం పెంచారు. విషు?వర్ధన్ రెడ్డి తో పాటు బిజెపి నాయకులు బాల్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, ఇంద్రసెన రెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ పూజ కార్యక్రమం గ్రామంలో భక్తి భావనను పెంపొందించడంలో ముఖ్యమైన పాత్ర పోషించింది.

## సావిత్రిబాయి పూలే సేవలు ఆదర్శనీయం

శేరిలింగంపల్లి ప్రతినిది, జనవరి 03 (ప్రజాగొంతుక):



నిరక్షరాస్యత నిర్మూలనకు జ్యోతిబా పూలే, సావిత్రిబాయి పూలే విశేష క ృషి చేశారని బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు అడ్వకేట్ రమేష్ యాదవ్ పేర్కొన్నారు. శుక్రవారం సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు అడ్వకేట్ బి రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ భారత తొలి మహిళా ఉపాధ్యాయురాలైన సావిత్రిబాయి పూలే విద్యా ఉద్యమ కర్త అని ఆమె సేవలు మరువరానివని, సావిత్రిబాయిపూలే ఆదర్శవంతమైన సేవలందించడమే కాకుండా రచయిత్రిగా, సంఘ సంస్కర్తగా సమాజంలో చైతన్యం తెచ్చేందుకు ఆమే చేసిన క ృషి ఎనలేనిదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్, శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ కన్వీనర్ ఒంగోలు శ్రీనివాస్ యాదవ్, బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్, బిసి ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి క ృష? సీనియర్ జర్నలిస్ట్, శేర్లింగంపల్లి ఉపాధ్యక్షులు తిరుపతి, ఉపాధ్యక్షులు నర్సింగ్ ముదిరాజ్, ఆర్గనైజేషన్ సెక్రటరీ సత్యనారాయణ యాదవ్, గోపాల్ యాదవ్, చారి, మరియు అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ కుటుంబాన్ని పరామర్శించిన తీన్మార్ మల్లన్న టీం

ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట జనవరి 03




హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలోఇటీవల మరణించిన నవ తెలంగాణ రిపోర్టర్ బాల్నె తిలక్ బాబు కుటుంబాన్ని పరామర్శించడం జరిగింధని తిలక్ బాబు మండలంలో మంచి వ్యక్తిని కోల్పోవడం బాధాకరమని మానవత్వం ఉన్న మనిషి ఇప్పుడు లేరని తలుచుకుంటే చాలా బాధాకరంగా ఉందని వారి కుటుంబానికి ఎటువంటి సమస్యలు ఉన్న తీన్మార్ మల్లన్న టీం అండగా ఉంటుందని మండల తీన్మార్ మల్లన్న టీం అధ్యక్షులు తీన్మార్ జయ్ మరియు టీం సభ్యులు పేర్కొన్నారు.

## కోరుట్ల కళ్యాణ మండపం అభివృద్ధి పనుల అనుమతి కోసం టీటీడీకి నివేదించిన జువ్వాడి కృషా?రావు

ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల


నియోజకవర్గ కేంద్రమైన కోరుట్ల పట్టణంలో గతంలో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి జువ్వాడి రత్నాకర్ రావు హయంలో ఏర్పాటు నిర్మించిన టువంటి కళ్యాణ మండపం పనులు నేటికీ అసంపూర్తిగా మిగిలిపోవడంతో ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నరసింగరావు విజ్ఞప్తి మేరకు 60 లక్షల 50 వేల రూపాయలు మంజూరు చేసింది ఇట్టి పనుల ప్రారంభం కోసం నిబంధన మేరకు టీటీడీ తిరుమల తిరుపతి దేవస్థానంల అనుమతి అవసరం ఉండడంతో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి క ృషా?రావు శు క్రవారం రోజున హైదరాబాదులోని హిమాయత్ నగర్ లో ఉన్న టిటిడి కార్యాలయం నుండి తిరుమల తిరుపతి దేవస్థానంలో కార్యనిర్వహణ అధికారికి అభివ ృద్ధి పనులప్రారంభానికి అనుమతి కోరుతూ కార్యాలయం ద్వారా నివేదించారు ఈ కార్యక్రమంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వై నాగరాజు అసిస్టెంట్ ఇంజనీర్ సి నాగరాజు లు ఉన్నారు



# ప్రాణహాని నుంచి తనకు రక్షణ కల్పించాలి

కారకులైన వారిపై అధికారులు చర్యలు తీసుకోవాలి విలేకరుల సమావేశంలో బాధితుడి ఆవేదన

ప్రజా గొంతుక న్యూస్, (జనవరి 3) సూర్యాపేట:




తనకు ప్రాణ భయం ఉందని కారకులైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నెమ్మికల్ గ్రామానికి చెందిన మాజీ వార్డ్ మెంబర్ యడవెల్లి మధు ఆవేదన వ్యక్తం చేశారు. సూర్యాపేట జిల్లా ఆత్మకూరు ఎస్ మండలం నెమ్మికల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శుక్రవారం ఆయన మాట్లాడారు. నెమ్మికల్ కు గ్రామానికి చెందిన కొందరి వ్యక్తుల నుంచి, తనకు ప్రాణ భయం ఉందని అధికారులు, వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. తనకు 26 గుంటల భూమి పట్టాయిందని, అందులో 18 గుంటల భూమిలో కబ్జాలో ఉన్నానని, తనకు రావలిసిన ఎనిమిది గుంటల భూమిలో తనకు చెందకుండా, తనకు భూమి చెందకుండా చేస్తున్నారని వాపోయాడు. ఇదే విషయంపై పోలీస్ స్టేషన్లో, అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ వారి నుంచి ఎలాంటి స్పందన లేదని తెలిపారు. గతంలో తనపై, సోదరిపై దాడి జరిగిందని ఫిర్యాదు చేసినప్పటికీ తనకు న్యాయం జరగలేదని చెప్పారు. ఇటీవల గ్రామంలో జరిగిన ఘర్షణలో తనను భాగస్వామ్యం చేసి కేసులలో ఇరికిస్తున్నారని ఆరోపించారు.

# సావిత్రి భాయి పూలే ఆశయ స్ఫూర్తి ని కొనసాగిస్తాం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి :నల్గొండ జిల్లా బ్యూరో: జనవరి: 03



రాష్ట్ర ప్రభుత్వం మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా జరపడం హర్షనీయంకొండేటి శ్రీనుకెవిపిఎస్ జిల్లా అధ్యక్షులుభారతీయ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి భాయి పూలే ఆశయస్ఫూర్తితో పోరాటాలు కొనసాగిస్తామని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం( కెవిపిఎస్) జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను అన్నారు. నిడమనూరు మండల కేంద్రంలో శుక్రవారం సావిత్రిబాయి పూలే 194వ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి మాట్లాడుతూ. శూద్రులు, అస్పృశులు చదివితే నాలుకలు కోయాలి. పాఠాలు వింటే చెవుల్లో సీసం పోయాలి' అనే మానసిక చట్టాలను మట్టిలో పాతిపెట్టిన సామాజిక విప్లవ మాతృమూర్తి,సావిత్రిబాయి పూలే అని అన్నారు.మను వాదుల విషమ షరతులను తన కాలిగోటికి కట్టేసి అనేక అవమానాలను, ఛీత్కారాలను భరించి చదువు నేర్పిన ధీరవనిత అని కొనియాడారు.శూద్రులు విద్య నేర్చుకోవడం సహజమైన హక్కని, అందరూ చదవాలి.. అందరూ అసమానతలు లేకుండా బతకాలని పరితపించిన స్ఫూర్తిప్రదాత అని అన్నారు. సావిత్రిబాయి పూలే గొప్ప ఉద్యమకారిణి, రచయిత్రి, మంచివక్త, కులంపై కలంతో యుద్ధం నడిపిన కవయిత్రి.స్త్రీ, పురుష సమానత్వం కోసం సాగిన ఉద్యమాల్లో ఆమె ప్రత్యక్షంగా పాల్గొన్నారు. కులం, పురుషాధిక్య, సామాజిక ఉద్యమాల్లో పాల్గొన్న ఏకైక మహిళ ఉద్యమకారిణి ఆమె. బ్రాహ్మణీయ ఆధిపత్య వర్గాల చేతుల్లోనే ఉన్న ఉద్యమాలకు ప్రత్యామ్నాయంగా సాగిన పోరాటాల్లో ఆమె పీడితుల పక్షాల అగ్రగామిగా నిలిచారు. 1852లో మహిళా సేవ మండలి పేరిట మహిళా సంఘాన్ని స్థాపించారు. వితంతువుల పట్ల వివక్ష, అక్రమ సంతానం పేరిట శిశువుల హత్యలకు వ్యతిరేకంగా పోరాటాలు నడిపారు. అనాథ బాలలు, శూద్ర బాలికలందరూ తన బిడ్డలని అక్కున చేర్చుకున్నారు. 1873లో సత్యశోధక్ సమాజ్ మహిళా విభాగం పేరిట కులాంతర వివాహాలు చేపట్టారు.భారతీయు లందరికీ సమాన ఉన్నత విద్య అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. కానీ నేడు దేశాన్ని కార్పొరేట్ శక్తులు ఏలుతున్నాయి అని అన్నారు. విద్య పేదలకు అందే పరిస్థితి లేదని సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో విద్య అందరికీ అందే వరకు పోరాడుతామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయురాల దినోత్సవం గా జరపడం హర్షనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కమిటీ సభ్యులు వింజమూరు శివ, కందుకూరి కోటేష్, కత్తిలింగారెడ్డి, కోమాండ్ల గురువయ్య, మల్లికంటి చంద్రశేఖర్, నల్లబోతు సోమయ్య, మెరుగు రాములు తోటపల్లి బాల నారాయణ, వింజమూరు పుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రిబాయి పూలే త్యాగంతోనే సమాజంలో

మార్పు మొదలైంది సావిత్రి బాయి పూలే ఆశయాలను కొనసాగించాలి

సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షుడు పంతంగి వీరస్వామి గౌడ్

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:



పూలే త్యాగాలతోనే సమాజంలో మార్పు మొదలు అయిందని తెలంగాణ జై గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షుడు తెలంగాణ సామాజిక ఉద్యమకారుడు పంతంగి వీరస్వామి గౌడ్ అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పంతంగి వీరస్వామి గౌడ్ మాట్లాడుతూ స్వాతంత్ర దేశంగా అవతరించక ముందే దేశంలో ఉన్న అణగారిన సమాజం కోసం, స్త్రీల హక్కుల కోసం విద్య కోసం మహాత్మ జ్యోతిరావు పూలే దంపతులు సామాజిక రాజకీయ సాంస్కృతిక పరివర్తన కోసం పోరాటం చేశారని వారి పోరాట ఫలిత మూలంగానే నేడు స్త్రీలు స్వేచ్ఛా సమానత్వ సోదరభావ హక్కులు పొందుతూ చదువుకోగలుగుతున్నారని తెలిపారు.అందులో భాగంగానే మహాత్మా జ్యోతిరావు పూలే భార్య అయిన సావిత్రిబాయి పూలే కృషి త్యాగం పోరాటం మూలంగానే నేడు మహిళలు విద్యను అభ్యసించే హక్కును పొందుతున్నారని తెలిపారు.నాడు సావిత్రిబాయి పూలే చేసిన కృషి, త్యాగం మూలంగానే నేడు ఆధునిక భారతదేశ చరిత్రలో తొలి మహిళా ఉపాధ్యాయురాలుగా చరిత్రకి ఎక్కడమే కాకుండా నిజమైన చదువుల తల్లిగా పిలువబడుతూ మేధావులు చేత, విద్యావంతుల చేత,సామాన్యుల చేత మన్ననలు పొందుతున్నారని అన్నారు.మహారాష్ట్రలోని సతారా జిల్లాలో, ఖండాలా తాలూకాలోని నయాగావ్ గ్రామంలో జనవరి 3 న 1831 లో సావిత్రిబాయి జన్మించింది.ఆనాటి సామాజిక కట్టుబాట్ల దృష్ట్యా తన తొమ్మిదవ యేటనే జ్యోతిరావు పూలేతో సావిత్రిబాయికి వివాహం జరిగిందని పూలే దంపతులకి వివాహమైన తదనంతరం సాంప్రదాయక జీవితంలో భాగంగా పిల్లలు కనాలని ఆలోచన లేకుండా సమాజంలో వెనుకబాటుకి గురవుతున్న పీడితులే తమ బిడ్డలుగా భావించి సొంత బిడ్డల్ని కూడా లేకుండా అణగారిన సమాజం కోసం,మహిళల అభ్యున్నతి కోసం సామాజిక రాజకీయ పోరాటాలు చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట పట్టణ అధ్యక్షుడు జలగం సత్య గౌడ్ జిల్లా గౌరవ సలహాదారుడు దేవత్ కిషన్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి వెన్న శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కోశాధికారి పాల సైదులు పట్టేటి కిరణ్, మండాది గోవర్ధన్, రేసు నాగయ్య, పెగ్గెపురం నరసయ్య చిలువేరు రమేష్, మారుతి సారగండ్ల కోటేష్, దండి వెంకటరెడ్డి, రాపర్తి జానయ్య, ఖమ్మం పార్టీ అంజయ్య, సోమయ్య తదితరులు పాల్గొన్నారు..

# ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

విద్యార్థులకు పండ్ల పంపిణీ ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల



చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జయంతి సందరరేగా శుక్రవారం జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నగర్లోని పాఠశాలలో సావిత్రిబాయి పూలే194 జయంతి వేడుకలను ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం కోరుట్ల డివిజన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందరరేగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మహిళ ఉపాధ్యాయురాళ్లకు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందరరేగా పలువురు మాట్లాడుతూ 174 సంవత్సరాల క్రితమే సావిత్రిబాయి పూలే మహిళల అభివృద్ధి కోసం, చైతన్యవంతం చేయడం కోసం పాఠశాలలను ఏర్పాటు చేసి, మహిళలను విద్యావంతురాలను చేశారన్నారు. అప్పుడే ఆమె సొంత ఖర్చులతో మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశారన్నారు. ఆమె మహిళల కోసం చేసిన సేవలను మరువలేమని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘ రాష్ట్ర నాయకులు ఉయ్యాల నరసయ్య ,బలిజ రాజారెడ్డి, డివిజన్ అధ్యక్షుడు ఉయ్యాల శోభన్, కోశాధికారి భూపల్లి నగేష్, మాల సంఘం అధ్యక్షుడు పోట్ట లక్ష్మణ్, ఉపాధ్యక్షుడు గురు మంతుల సత్తయ్య, కోశాధికారి సామల వేణుగోపాల్, పసుల కృష? ప్రసాద్ ,సామల దశరథం, ఎడ్ల ప్రభాకర్, సామల రాజు నరసయ్య, ప్రధానోపాధ్యాయుడు మధుసూదన్ రావు, అఖిల్ అహ్మద్, ముక్క కవిత, రాచర్ల హరిత, చిలువేరి కవిత, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారత కి కృషి చేసిన మహనీయులు

బీ.సి యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి శికారి గోపికృష? ప్రజా గొంతుక ప్రతినిధి,కోరుట్ల



కోరుట్ల పట్టణం లో శుక్రవారం రోజున రామకృష? డిగ్రీ పి జీ కళాశాలలో వీరనారి మహాత్మా సావిత్రీ బాయి పూలే 194 వ జయంతి తెలంగాణ రాష్ట్ర బి.సి.యువజన సంఘము అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు .ఈ సందరరే గా బి సి యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి శికారి గోపి కృష? మాట్లాడుతూ .... గొప్ప మానవతా మూర్తి ,సంఘ సంస్కర్త సావిత్రీ భాయ్ పూలే వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. బడుగు బలహీన వర్గాల ఉన్నతికి,విద్యార్థుల విద్యా భ్యాసం కోసం అలు పెరుగని కృషి చేసిన యోధులు,మహానుభావులు,వీరనారి సావిత్రీ భాయ్ పూలే సామాజిక ఉద్యమ సూర్తే ని ఆదర్శంగా తీసుకొని సమాజాన్ని చైతన్య పరచాల్సిన బాధ్యత యువ భారతీయుల భుజస్కంధాలపై ఉంది అని ఆశిస్తూ అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహనీయులని అన్నా రు.అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ బిజ్జారపు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సావిత్రీ భాయ్ పూలే జయంతి ని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించడం హర్షనీయమని కొనియాడారు సావిత్రీ భాయ్ పూలే 194 వ జయంతి సందరరేగా వారి చిత్ర పటానికి ఘన నివాళులు అర్పించారు . ఈ జయంతి కార్యక్రమంలో బి సి యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర సం యుక్త కార్యదర్శి తుమ్మనపెల్లి రాజేంద్రప్రసాద్,రాజ్ కుమార్, నాగరాజు,భూమారెడ్డి, రాజ గణేష్, నరేందర్,నాగభూషణ్, మనోహర్, శ్రీనివాస్,జితేంద్ర చారి.బి సి సంఘం నాయ కులు పాల్గొన్నారు .

# తరతరాలకు తరగని సూర్తీ ప్రదాత సావిత్రి పూలే

సావిత్రిబాయి ఆశయ సాధనకు కృషి చేద్దాం. ఏఐఎస్ఎఫ్ షాద్ నగర్ నియోజకవర్గం ఇంచార్జ్ ఆకాష్ నాయక్

ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో



తరతరాలకు తరగని విద్యాప్రదాత ,సావిత్రిబాయి పూలే జీవితం, కృషీ భారతీయ సమాజంలో సమానత్వం, విద్య, మహిళా హక్కుల కోసం నిలిచిన మైలురాయిగా నిలిచాయని ఏఐఎస్ఎఫ్ షాద్ నగర్ నియోజకవర్గం ఇంచార్జ్ ఆకాష్ నాయక్ అన్నారు. మండల కార్యాలయం ఎదుట సావిత్రిబాయి జయంతిని పురస్కరించుకున్న సందరరేగా పూలమాలలు వేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆనాటి ఆ కాలంలో ఎదుర్కొన్న కష్టాలు, విపత్కర పరిస్థితులను అధిగమించి బడుగు, బలహీన వర్గాలకు విద్యా జ్యోతిగా వెలిగిందన్నారు.నేటి యువత సావిత్రిబాయి ఆశయాలను కొనసాగించాల్సిన బాధ్యత ఆవశ్యకత ఉందన్నారు.అసమానతలను తొలగించి, సమాన హక్కులు కల్పించే దిశగా యువత దూకుడుగా ముందుకు రావాల్సి ఉందన్నారు. ముఖ్యంగా, మహిళా సాధికారత, విద్యా ప్రాముఖ్యతను ప్రచారం చేయడం, ఆచరణలోకి తేవడం ఆమెకు నిజమైన గౌరవ నివాళి అర్పించిన వాళ్ళం అవుతామని ఏఐఎస్ఎఫ్ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో రాహుల్, సంతోష్, ప్రవీణ్ , దిర్శిణం శంకర్, ఎస్పీ బాలు తదితరులు పాల్గొన్నారు.

# జన్మదిన శుభాకాంక్షలు సాధన్ స్నేహిత్

ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం జనవరి-03-25



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామానికి చెందిన మాజీ ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మండల్ అధ్యక్షులు, మరియు మాజీ మాదిగ జన చైతన్య సమితి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మరియు తెలంగాణ అసైన్డ్ భూమి సమితి రంగారెడ్డి జిల్లా వైస్ ప్రెసిడెంట్ మరియు టిఎస్ఎస్ఓ రాష్ట్ర నాయకులు చిక్కిరి శ్రీకాంత్ కుమారుడు సాదన్ స్నేహిత్ జన్మదిన సందరరేగా ప్రతి ఒక్కరూ ఆశీర్వదించాలని కోరారు.... ప్రత్యేకంగా ప్రజా గొంతుక సీఈఓ చింతల మధు కృష? యొక్క ఆశీర్వాదాలు ఉండాలని కోరుకుంటూ..... ప్రజా గొంతుకలో నాకు గత నాలుగు సంవత్సరాల నుంచి సహకరిస్తున్నందుకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు

**మీ చిక్కిరి శ్రీకాంత్**

# ప్రత్యేక మండలం ఏర్పాటు చేయాల్సిందిగా వినతి

## ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల



జగిత్యాల జిల్లాలోని మల్లాపూర్ మండలం లోని కొన్ని గ్రామాలను కలుపుతూ మరో మండలం ఏర్పాటు చేయాల్సిందిగా ఆయా గ్రామాల ప్రజలు నాయకులు శుక్రవారం రోజున మెట్పల్లి ఆర్డీవో శ్రీనివాస్ కు వినతి పత్రం అందజేశారు. మల్లాపూర్ మండలం భౌగోళికంగా జనాభాపరంగా చాలా పెద్దగా ఉందని పరిపాలన సౌ లభ్యం కోసం గతంలో ఉన్న పంచాయతీ సమితి స్థానంలో మండలాలు ఏర్పాటు చేశారని కానీ మండల వ్యవస్థ వచ్చాక కూడా మల్లాపూర్ అతిపెద్ద మండలం గా ఉండడం వల్ల కొన్ని గ్రామాల ప్రజలకు ఇబ్బందులు అవుతున్నాయని దాన్ని ద ృష్టిలో ఉంచుకొని మరో మండల ఏర్పాటు చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజోజు సదానందాచారీ, బక్కూరి చింతామణి, తోర్తి పోచయ్య, పోతు శేఖర్, కొత్తపల్లి రాజేందర్, ఇట్టెడి శంకర్, జెడి ముత్యం, చెక్కపల్లి కిషన్ గౌడ్, అశోక్, గున్నల శ్రీనివాస్, కలాలి ధర్మరాజు, లతోపాటు ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు

# సావిత్రీభాయి పూలే గొప్ప సంస్కర్త

టి డి ఎస్ ఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడు వికాస్ కుమార్
ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:



సావిత్రిబాయి పూలే గొప్ప సంఘసంస్కర్త అని టిడిఎస్ఎఫ్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు వికాస్ కుమార్ అన్నారు. సావిత్రిబాయి పూలే 194వ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతు ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని అన్నారు . తన భర్తతో కలసి 1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటగా బాలికల పాఠశాలను ప్రారంభించింది కుల వ్యవస్థకు, పిత ృస్వామ్యానికి వ్యతిరేకంగా, శూద్రుల, అస్ప ృశ్యుల, మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేయటం తమ సామాజిక బాధ్యతగా ఆ దంపతులు విశ్వసించారు అని అన్నారు.నూతన వ్యవస్థ కోసం, ప్రాణాల్ని సైతం పణంగా పెట్టి సమష్టిగా పోరాటం చేసిన గణత సావిత్రీభాయి గారిది అని అనరు. సమాజంలోని కులతత్వం, పురుషాధిక్య ధోరణులు కలిగిన చాలామంది పండిత మేధావులందరికీ కూడా ఆమె కేవలం జ్యోతిరావు పూలే భార్యగా మాత్రమే తెలుసు. కానీ ఆమె ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు.పీడిత ప్రజలు ముఖ్యంగా స్త్రీల విద్యాభివ ృద్ధికి క ృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి అన్నారు.కార్యక్రమం లో మాల మహానాడు కోదాడ ఇంచార్జి పిట్టల బాగ్యమ్మ గారు తడితరులు పల్గొన్నారు.



# నేడు మంత్రి సీతక్క పర్యటనను విజయవంతం చేదాం

కేశంపేట మాజీ జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి
ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో

షాద్ నగర్ నియోజకవర్గంలో కేశంపేట మాజీ జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలందరికీ తెలియజేస్తూ, నేడు ఉదయం 9 గంటలకు ప్రారంభమయ్యే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.తెలంగాణ రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క , షాద్ నగర్ ఎమ్మెల్యే వర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో షాద్ నగర్ నియోజకవర్గంలోని వివిధ అభివ ృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు.ఈ పర్యటన షాద్ నగర్ బైపాస్ రోడ్డులోని కేశంపేట్ ఎక్స్ రోడ్ వద్ద ప్రారంభమై, నియోజకవర్గంలోని వివిధ గ్రామాల్లో కొనసాగుతుంది.తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి ఈ పర్యటనను విజయవంతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలందరికీ పిలుపునిచ్చారు. పెద్ద సంఖ్యలో తరలివచ్చి అభివ ృద్ధి కార్యక్రమాలకు మద్దతు తెలుపుతూ ఈ కార్యక్రమాన్ని ఘనంగా చేయాలని విజ్ఞప్తి చేశారు.

# నూతన పిఎసిఎస్ చైర్మన్ గా ఆగిరాల యాదవ రెడ్డి ప్రమాణ స్వీకారోత్సవం

ప్రజా గొంతుక న్యూస్ దోమ ప్రతినిధి క ృష? యాదవ్



దోమ మండల కేంద్రంలో దోమ మండలం నూతన పీఏసీఎస్ ఛైర్మన్ గా ఆగిరాల యాదవ రెడ్డి. ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా హాజరైన డీసీసీ అధ్యక్షులు పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామోహన్ రెడ్డి .ఈ సందర్భంగా నూతన పీఏసీఎస్ ఛైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన యాదవ రెడ్డి శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు వివిధ హెూదాలలో ఉన్న అధికారులు పాల్గొనడం జరిగింది...




# ఘనంగాసావిత్రి బాయి పూలే 194వ జయంతి వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధిబీ నల్లగొండ జిల్లా: జనవరి:03

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా నాగర్జునసాగర్ హిల్ కాలనీ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సావిత్రిబాయి పూలే 194వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు

# అంత్యక్రియలకు హాజరైన నర్సాపూర్ ఎమ్మెల్యే.


శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, జనవరి 3:



మెదక్ జిల్లా.శివంపేట మండల గ్రామ మాజీ సర్పంచ్ అశోక్ తండ్రిగారైన సోము చంద్రయ్య అనారోగ్యంతో మ ృతి చెందినందున వారి అంత్యక్రియలకు హాజరై నివాళులర్పించిన నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతలక్ష్మారెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్.ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రచార కార్యదర్శి బిక్షపతి దొంతి గ్రామ కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్ గుప్తా,గ్రామ నాయకులు కత్తి గిరిబాబు, శ్రీను,సాబీర్ కైఫ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంబచ్చన్నపేట మండల కేంద్రంలో ఎంఎస్పి మరియు ఎమ్మార్పీఎస్ మరియు ఇతర అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో సావిత్రి భాయ్ పులే 194 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం నిర్వహించారు అనంతరం వారు మాట్లాడుతూ తను భారతదేశపు తొలి మహిళ ఉపాధ్యాయురాలిగా సంఘసంస్కర్తగా సామాజిక స్థాపన కోసం ఆమె చేసిన పోరాటం చారిత్రకమని సావిత్రిబాయి పూలే ఆశలను నెరవేరుస్తామని ఆమె యొక్క చరిత్రను స్మరించి కోవలసిన అవసరం ఎంతైనా ఉందని తాను అనుకున్న విద్యను అందరికీ అందేలా కృషి చేస్తామని ఆమె ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు, ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు అల్వాల్ నర్సింగరావు మాదిగ, అల్వాల రాజు మాదిగ, జోగి రెడ్డి,శ్రీపతి ప్రశాంత్ మాదిగ ,పాకాల కుమార స్వామి మాదిగ, తుడుం రాజ్ కుమార్ మాదిగ, ఆల్వాల అనిల్ కుమార్ మాదిగ,అల్వాల విజయ్ మాదిగ,తుర్కపల్లి శ్రీనివాస్ మాదిగ, మనపెల్లి భూమయ్య, కొల్లురి రవి, అలవాల సిద్ధులు, భావనడ్లపెల్లి శ్రీను, గుడ్ల మనోహర్, పెంటయ్య, చెప్పాల మల్లయ్య, బండారి మల్లయ్య,తదితరులు పాల్గొన్నారు.





# ప్రజా గొంతుక క్యాలెండర్ ను ఆవిష్కరించిన కాంగ్రెస్ నాయకులు

ప్రజా గొంతుక న్యూస్/చిన్నంబావి ప్రతినిధి/జనవరి 03:-

చిన్నంబావి మండల కేంద్రంలో ప్రజా గొంతుక 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను కొల్లాపూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రామచంద్ర రెడ్డి, ఉమ్మడి వీపనగండ్ల మండల మాజీ జడ్పిటిసి క ృష? ప్రసాద్ యాదవ్, మండల సీనియర్ నాయకులు బీచుపల్లి యాదవ్, లు ఆవిష్కరించారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు తేజారెడ్డి, వడ్డేమాన్ బిచ్చన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.



# బిజెపి దోమ మండల నూతన అధ్యక్షుని కొరకు సమావేశం

ఎన్నికల ఇంచార్జ్ భద్రేశ్వర్ ఆధ్వర్యంలో
ప్రజా గొంతుక న్యూస్ దోమ ప్రతినిధి క ృష? యాదవ్

దోమ మండల నూతన అధ్యక్షుడు నియామకం కొరకు ఈరోజు మోత్కూరు గ్రామంలో కార్యకర్తలు భూత్ అధ్యక్షులు బిజెపి నాయకుల ఆధ్వర్యంలో అభిప్రాయ సేకరణ కొరకు సమావేశం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎన్నికల ఇన్చార్జి భద్రేశ్వర్. సహ ఇన్చార్జి నరసింహ. మరియు జిల్లా కార్యదర్శి మేకల యాదయ్య గారు మండల అధ్యక్షులు అనంతయ్య. ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో కార్యకర్తలు బూత్ అధ్యక్షులు బిజెపి నాయకులు ,జిల్లా నాయకులు, పాల్గొనడం జరిగింది...

# మల్లెపల్లి లో ఘనంగా సావిత్రిబాయి 194వ జయంతి వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్ దోమ ప్రతినిధి



దోమ మండలం మల్లెపల్లి గ్రామంలో సావిత్రిబాయి 194 వ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సావిత్రిబాయి పూలే సేవలను స్మరిస్తూ పాఠశాలలోని మహిళా ఉపాధ్యాయులకు మంగమ్మ, స్వాతి, భీమమ్మ, వెంకట్ లక్మి మేడం గార్లకు పాఠశాల బ ృందం మరియు అంబేద్కర్ యువజన నాయకులు సన్మానించారు. అదేవిధంగా అంబేద్కర్ యువజన సంఘం యువకులు సభ్యులు సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు నోటుబుక్కులు, పెన్నులు, పలకలు, పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాములు, రవీందర్, శ్రీను,ఉపాధ్యాయులు ల బ ృందం మల్లేపల్లి గ్రామ అంబేద్కర్ యువజన సంఘం నాయకులు , నర్సింలు, క ృష? ,అంజి, గ్రామ పెద్దలు అంజిలయ్య తదితరులు పాల్గొన్నారు.

# మల్లు స్వరాజ్యం కాలనీలో

## సావిత్రిబాయి పూలే కు ఘన నివాళులు..

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం బచ్చన్నపేట మండలం గోపాల్ నగర్ లోని మల్లు స్వరాజ్యం కాలనీలో అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 193 వ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా ఉపాధ్యక్షురాలు సహాయ కార్యదర్శి కర్రె మమత కొమ్ము సిరిష గారలు మాట్లాడుతూ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే గారు ఈ భారతదేశానికి మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలని సావిత్రిబాయి పూలే ఆశయాలను ముందుకు తీసుకు పోతామని అన్నారు సావిత్రిబాయి పూలే శూద్రులు అస్పృస్సులు పేదలు అంటరాని కులాలుగా అగ్రకుల పెత్తందారులు భూస్వాములు దొరలు రజరికాలు వీరందరూ కలిసి పేదలు చదివితే చదివిన వారికి చెవుల సీసాలు పోసి చదువుకోకుండాచేసినవారికి అన్నగారిన వర్గాలను ఏకం చేసి వారికి చదువు చెప్పిన మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలని ఆమె ఆశయాలను ముందుకు తీసుకుపోయే విధంగా మహిళ మణులందరూ ముందుకు రావాలని అందరికీ విద్య అదే విధంగా మహిళలంతా ఆమె ఆశయాలను ముందుకు తీసుకుపోయే విధంగా మహిళా పోరాటాలను ముందుండాలని అన్నారు ఈ కార్యక్రమంలో కస్తూరి కవిత కర్రె పరమేశ్వరి ఎనగందుల స్వప్న ముక్క పద్మ లక్క పల్లి సౌభాగ్య తుడుం అనిత గుడ్ల హేమలత తదితరులు పాల్గొన్నారు



# జరిగింది ఫుడ్ పాయిజన్ ఆత్మహత్యయత్నం కాదు...

చైర్మన్ ఆత్మహత్యయత్నం అంటూ వచ్చిన వార్త అవాస్తవం

## అసలు ఏం జరిగిందో వివరించిన నల్ల నాగుల వెంకన్న

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంచేర్యాల మార్కెట్ చైర్మన్ నల్ల నాగుల శ్వేత ఆత్మహత్యాయత్నం చేశారంటూ వచ్చిన వార్త అవాస్తవమని ఆమె భర్త నల్ల నాగుల వెంకన్న వీడియోను రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫుడ్ పాయిజన్ అయితే ఆత్మహత్యయత్నం జరిగిందని కొందరు గిట్టని వ్యక్తులు తప్పుడు ప్రచారాలు చేస్తూ పబ్బం గడుపుకుంటున్నారని, ఈరోజు కొన్ని మీడియాలలో వచ్చిన వార్త పూర్తిగా ఆ వాస్తవమని అన్నారు. రాజకీయ సమస్యలు, ఆర్థిక సమస్యలు ,ఎలాంటివిలేవు కావాలనే దుష్ప్రచారం జరుగుతుందని ఇలాంటి వార్తలను ప్రజలు నమ్మవద్దని ఖండించారు. ప్రస్తుతం మార్కెట్ చైర్మన్ నల్ల నాగుల శ్వేత ఆరోగ్యం క్షేమం గానే ఉందని తెలియజేశారు.



# ప్రజా గొంతుక క్యాలెండర్ ను ఆవిష్కరించిన మాజీ వైస్ ఎంపీపీ

## ఎంపీటీసీల పోరం మాజీ మండల అధ్యక్షుడు దూడల కనకయ్య గౌడ్

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా, బచ్చన్నపేట మండల కేంద్రంలో ప్రజా గొంతుక ఛానల్ క్యాలెండర్ ను మాజీ వైస్ ఎంపీపీ కల్లూరి అనిల్ రెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు దూడల కనకయ్య గౌడులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంస్థ యజమాన్యాన్ని అభినందిస్తూ వారు మాట్లాడుతూ డిజిటల్ రంగంలో రాణిస్తున్న ప్రజా గొంతుక ఛానల్ ,యూట్యూబ్, ఆన్లైన్ పేపర్ ద్వారా సమాచారాన్ని ప్రజలకు అందిస్తూ ఇటు అధికారులకు ప్రభుత్వానికి ప్రజలకు వారిదిగా ఉంటూ ఎలాంటి సమాచారైన గంట సేపట్లో ప్రజలకు తెలియజేస్తున్న ప్రజా గొంతుక యజమాన్యానికి కృతజ్ఞతలు చేశారు. రానున్న రోజుల్లో మరింత రానించాలని కోరారు.



